**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక

**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :118 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, శుక్రవారం.21.03.2025 పేజీలు :8, వెల : రూ.4

# ఎస్సీ వర్గీకరణకు జనసేన సంపూర్ణ మద్దతు : పవన్ కల్యాణ్

## రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికకు జనసేన సంపూర్ణ మద్దతు - ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించిన పవన్‌కల్యాణ్

అమరావతి, పలనాడు జ్యోతి : రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికపై జనసేన సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై మేధావులతో చర్చలు జరిపామన్నారు. మాల మాదిగ ఐక్యత గురించి కూడా చాలా మంది మాట్లాడారని చెప్పారు. ఈ రెండు కులాలతో పాటు ఉపవర్గాలకు రిజర్వేషన్ కల్పించే అంశంపై విస్తృతంగా చర్చలు జరిగాయని పవన్ వెల్లడించారు. రెల్లి, బేడబుడగ జంగాలు, దళితులకంటే వెనుకబడిన యానాదులు గురించి అధ్యయనం చేసి వారితోనూ మాట్లాడారని పవన్ కల్యాణ్ వివరించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఇంతవరకూ వచ్చిందటే దానికి కారణం మందకృష్ణ మాదిగని తెలిపారు. కానీ దానిని ముందుకు తీసుకెళ్లింది మాత్రం సీఎం చంద్రబాబు అని స్పష్టంచేశారు. మందకృష్ణ మాదిగలకు ఆత్మగౌరవాన్ని తెచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణాలో మాదిగలు ఎక్కువ, ఏపీలో మాలలు ఎక్కువని పవన్ కల్యాణ్ అన్నారు. అలా వివిధ రాష్ట్రాల్లో వివిధ ఉపకులాలు ఎక్కువ తక్కువలు ఉన్నాయని గుర్తుచేశారు. 100 నుంచి 10,000ల మంది లోపు ఉన్న 46 ఉపకులాలు ఉన్నట్టు రాజీవ్ రంజన్ మిశ్రా చెప్పారన్నారు. సీఎం వర్గీకరణ అంశంపై నాలుగు నెలల్లో ఏకసభ్య కమిషన్ వేయడంతో పాటు మంత్రుల కమిటీని వేశారని తెలిపారు.




ఎస్సీల ఆర్థిక రాజకీయ సామాజిక వెనుకబాటుపై ఈ కమిషన్ బాగా అధ్యయనం చేసిందని అన్నారు. మందకృష్ణ ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ఆద్యుడని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. చంద్రబాబు సైబరాబాద్ సృష్టికర్త- వర్గీకరణ రూపకర్తని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ వర్గీకరణ ప్రదాత అయ్యారని చెప్పారు. అదేవిధంగా బేడ,బుడగ జంగాలు, రెల్లి కులాలకు కూడా ఏదో విధంగా న్యాయం చేయాలని పవన్ సూచించారు.

# ఏపీ శాసనసభ నిరవధిక వాయిదా - 9 కీలక బిల్లులకు ఆమోదం

## 15 రోజుల పాటు జరిగిన శాసనసభ సమావేశాలు - మొత్తం 85 గంటల 55 నిమిషాలపాటు జరిగిన శాసనసభ

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ శాసనసభ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. 15 రోజుల పాటు జరిగిన శాసనసభా సమావేశాల్లో మొత్తం 85 గంటల 55 నిముషాలు ప్రజా సమస్యలపై చర్చించారు. మొత్తం 113 నక్షత్రపు గుర్తు ప్రశ్నలు లేవనెత్తారు. 2 స్వల్పకాలిక చర్చలు జరగగా, 9 బిల్లులకు ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 5 లఘు చర్చలు, ఒకప్రభుత్వ తీర్మానం జరిగాయి. సహకార బ్యాంకుల అవకతవలపై సభా సంఘాన్ని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్ష




నాయకుల వ్యవహార శైలిపై స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ 30మంది నక్సల్స్ హతం!

ఛత్తీస్ గడ్,పలనాడు జ్యోతి : ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవులు మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లాయి. ఒకేరోజు భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది నక్సలైట్లు హతమయ్యారు. బీజాపూర్‌లో 26మంది, కాంకెర్ ప్రాంతంలో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్?కు చెందిన ఒక జవాను అమరుడైనట్లు పేర్కొన్నారు.

బీజాపూర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అంద్రి అడవుల్లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం 7గంటల నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీనష్టం వాటిల్లినట్లు అధికారులు వివరించారు. ఘటనాస్థలిలో 26 మంది నక్సల్స్ మృతదేహాలతో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు.

ఇక, ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూఎన్‌కౌంటర్ జరిగింది. ఇక్కడ డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.



'భద్రతాదళాల భారీ విజయం'

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో భద్రతాదళాలు భారీ విజయం సాధించాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని అన్నారు. 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో పెద్ద విజయం సాధించినట్లు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో అమిత్ షా పోస్టు చేశారు. లొంగిపోవాలని ఇచ్చిన పిలుపును పెడచెవిన పెట్టిన మావోయిస్టుల పట్ల కఠినంగా వ్యవహిస్తున్నట్లు స్పష్టం చేశారు. 2026 మార్చి 31 నాటికి దేశం నక్సల్ రహితంగా ఉంటుందని అమిత్‌షా విశ్వాసం వ్యక్తం చేశారు.

# టీడీపీ మాస్టర్ ప్లాన్ .. ఇక వైసీపీ పని అయిపోయినట్లే..

అమరావతి, పలనాడు జ్యోతి : తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఏర్పడ్డ పార్టీ తెలుగు దేశం అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ కార్యకర్తలు లేని గ్రామం లేదని అనటంలో అతిశయోక్తి లేదు. అలాంటి టీడీపీకి కార్యకర్తలే బలం. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రతీ కష్టంలోనూ కార్యకర్తలు తోడుగా నిలుస్తూ వస్తున్నారు. అలాంటి కార్యకర్తలకు అండగా నిలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంకల్పించిన సంగతి తెలిసిందే. కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెట్టడానికి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వారి బాగోగులు అడిగి తెలుసుకుని, సమస్యలు ఉంటే పరిష్కరించే దిశగా ముందుకు వెళుతున్నారు.

మాట అన్నారు.. నిలబెట్టుకుంటున్నారు..

తెలుగు దేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతి పెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేతని మంత్రి నారా లోకేష్ అన్నారు. తర్వాతి కాలంలో అన్న మాటను నిలబెట్టుకుంటూ వారికి అండగా నిలవడానికి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా కార్యకర్తలతో భేటీ అవుతున్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్‌లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో సమావేశమవుతున్నారు. వారితో ఎక్కువ సమయం గడుపుతున్నారు. పార్టీలో కొత్తగా క్లస్టర్, యూనిట్, బూత్




విధానాన్ని తీసుకువచ్చారు. సీనియర్లను, జూనియర్లను సమానంగా గౌరవిస్తానని, పని చేసే వారిని ప్రోత్సహిస్తానని లోకేష్ వ్యాఖ్యానించారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని అండగా నిలబడాలని నాయకులను ఆదేశించారు.

వైసీపీలా తప్పులు చేయకుండా..

గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు లక్షల మంది పార్టీ కార్యకర్తలను వాలంటీర్లుగా మార్చి.. వారి జీవితాలను నిర్వీర్యం చేసింది. ప్రజల కంటే.. పార్టీ అభివృద్ధిపై ఎక్కువ దృష్టి పెట్టి, సరైన పాలన అందించలేకపోయింది. వైసీపీ చేసిన తప్పుల్ని దృష్టిలో పెట్టుకుని తెలుగు దేశం పార్టీ ముందుకు సాగుతోంది. ఓ వైపు ప్రజా సంక్షేమంపై దృష్టి పెడుతూనే.. మరో వైపు కార్యకర్తల కోసం పని చేస్తోంది. పార్టీని, ప్రభుత్వాన్ని అనుసంధానం చేస్తూ ముందుకు వెళుతోంది. పార్టీకి బలమైన కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ప్రతీ నిత్యం కృషి చేస్తోంది.

# సామాజిక న్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణ : చంద్రబాబు

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడుతూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని వెల్లడించారు చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి, చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు. జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని సమర్థించిందని, ఇటీవల జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ఎస్సీలను గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3గా వర్గీకరించామని, జనాభా, వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని



అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు. రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. చివరగా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బుడగ జంగం కమ్యూనిటీని చేర్చాలని కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది, దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

తల్లినీ తలుచుకుని

ఏపీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన తల్లిని గుర్తు చేసుకొని ఎమోషనల్ అయ్యారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నారావారిపల్లె వచ్చి.. తన తల్లి దగ్గర ఎస్సీ వర్గీకరణ కోసం మెమోరాండం ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారని తెలిపారు. అక్కడి నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం ప్రారంభించారని గుర్తుచేసుకున్నారు. తనది రాజకీయాల్లో సుదీర్ఘమైన చరిత్ర అని తెలిపారు. నారావారి పల్లెల్లో పుట్టి అంచెలంచెలుగా ఎదిగానని చెప్పారు. విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లోకి వచ్చానని గుర్తుచేశారు. మా ఊరుకు సరైన రోడ్డు లేదన్నారు. ఇందుకోసం పోరాటం చేశానని తెలిపారు.

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. (మిగతా 2లో)

# అన్నకు అవార్డుపై.. తమ్ముడి స్పందన

అమరావతి, పలనాడు జ్యోతి బీ మెగాస్టార్ చిరంజీవి అరుదైన అవార్డును అందుకున్నారు. సుమారు 40 ఏళ్లకు పైగా తెలుగు సినిమా రంగానికి ఆయన అందిస్తున్న విశేష సేవలనుగానూ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని అందుకున్నారు మెగాస్టార్. యూకేకు చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా.. చివరంజీవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం అందుకున్న అన్న చిరంజీవికి తమ్ముడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందలను తెలియజేశారు. ట్వీట్టర్ వేదికగా చిరు అవార్డుపై పవన్ స్పందిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కరాలు అందుకోవాలని పవన్ ఆకాంక్షించారు.

పవన్ ట్వీట్ ఇదే..

'మీ తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉంది. జీవిత సాఫల్య పురస్కారం అన్నయ్య గారి కీర్తిని మరింత పెంచనుంది. నేను చిరంజీవి గారిని ఒక అన్నయ్య గా కంటే ఒక తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయంలో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి ఆయన. ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని పురస్కారాలు అందుకుని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటున్నాను' అంటూ ఎక్స్ వేదికగా




పవన్ ట్వీట్ చేశారు.

పవన్ ఇంకా ఏమన్నారంటే...

సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ కానిస్టేబుల్ కొడుకుగా జీవితం మొదలుపెట్టి, స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో, చిత్ర రంగంలో మెగాస్టార్‌గా ఎదిగి, నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తూ, తన నటనతో ఉత్తమ నటుడిగా 9 ఫిలింఫేర్ అవార్డులు, 3 నంది అవార్డులు అందుకుని, నటనకు పర్యాయపదంగా నిలిచిన వ్యక్తి చిరంజీవి అని అన్నారు. ఆయన తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్విస్తూనే ఉంటానని తెలిపారు. 'నా జీవితానికి హీరో అన్నయ్య చిరంజీవి. తన సేవా భావంతో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించడం ద్వారా ఆపదలో ఉన్నవారికి రక్తదానం, నేత్రదానం అందిస్తూ, నన్నే కాకుండా కోట్లాదిమంది అభిమానులను సమాజ సేవకులుగా మార్చిన స్ఫూర్తి ప్రదాత మా అన్నయ్య కొణిదల చిరంజీవి. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటుగా, ఎంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహాయ సహకారాలు అందిస్తూ, టాలెంట్ ఉన్న ఎవరైనా సరే ఏ రంగంలో అయినా సరే రాణించవచ్చు అనేందుకు ఉదాహరణగా నిలిచారు. ఆయన సమాజానికి అందించిన సేవలకు గాను ఇటీవలే భారత ప్రభుత్వం రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ చేతుల మీదుగా అందుకున్నారు అని తెలిపారు.

పద్మవిభూషణ్ డా. మెగాస్టార్ చిరంజీవి ఈనెల 19న జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని పురస్కారాలు అందుకుని అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పురస్కార కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తున్న స్టాక్ పోర్ట్ ఎంపీ నవేందు మిశ్రాకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఏపీకి తరలి రండి.. స్టూడియోలు నిర్మించండి : టాలీవుడ్ కు మంత్రి పిలుపు

**అందమైన లొకేషన్లు ఉన్నాయి**
**భారీ స్థాయిలో రాయితీలు ఇస్తాం**
**సింగిల్ విండో ద్వారా వెంటనే అనుమతిస్తాం**
**అసెంబ్లీలో సినీ పరిశ్రమపై ప్రశ్నోత్తరాలు**
**చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**వివరాలు వెల్లడించిన మంత్రి దుర్గేష్**



అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కేవలం షూటింగ్ చేసి వెళ్లిపోవడం, ఆదాయం తీసుకోవటం కాకుండా.. స్టూడియోల నిర్మాణంపై దృష్టి సారించాలని సినీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. విశాఖలో సినీ పరిశ్రమపై విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అసెంబ్లీలో మట్లాడుతూ.. సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం స్టూడియోల నిర్మాణానికి గతంలో ప్రభుత్వం భూములు కేటాయించిందన్నారు. ఆ క్రమంలో ప్రముఖ నిర్మాత రామానాయుడు స్టూడియో నిర్మాణానికి 35 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. అయితే.. ఆ భూమిని స్టూడియో కోసం వినియోగించకుండా కొంత భూమిని లే అవుట్లు వేసి విక్రయించే ప్రయత్నాలు జరిగాయని, తాను న్యాయపోరాటంతో లేఅవుట్ విక్రయాలను నిలుపుదల చేయించానని తెలిపారు.. తాజాగా ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. రామానాయుడు స్టూడియోకు గతంలో ఇచ్చిన భూములను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇచ్చిన ప్రభుత్వం వేరు.. అమ్మింది వేరు..

ప్రభుత్వం నుంచి తీసుకున్న భూమిని స్టూడియో కోసం వినియోగించలేనందున ఆ భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే రామకృష్ణబాబు కోరారు. దీనికి మంత్రి దుర్గేష్ సమాధానం చెబుతూ.. గతంలో రామానాయుడు స్టూడియో కోసం 34.44 ఎకరాలు భూమి కేటాయించామని, దానిలో కొంతభాగం 15ఎకరాల్లో లేఅవుట్ వేసి వేరే అవసరాల కోసం వాడాలని చూశారన్నారు. ఇచ్చిన ప్రభుత్వం వేరు.. వేరే అవసరాల కోసం వాడాలని చూసిన ప్రభుత్వం వేరు అని మంత్రి చెప్పారు. తమ ప్రభుత్వంలో గతంలో ఏం జరిగిందనే దాని కంటే సినీ పరిశ్రమను ఏపీలో అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని చెప్పారు. విశాఖలో ఇప్పటికిప్పుడు సినీ ఇండస్ట్రీ తీసుకువచ్చే ప్రతిపాదన లేదన్నారు. సినీ నిర్మాతలు, ప్రముఖులతో మాట్లాడి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఏపీలో సినిమాలు తీసేందుకు చాలా లొకేషన్లు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ బొత్స మండలిలో మాట్లాడుతూ.. విశాఖలో గత ప్రభుత్వాల సమయాల్లో భూకేటాయింపులు జరిగాయి. అవి ఇప్పుడు చర్చించదలుచుకోలేదు కానీ.. అక్కడ భూములు తీసుకున్న వారు స్టూడియోలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలి. భవిష్యత్తులో కాకుండా.. వెంటనే కొనసాగించే ప్రయత్నం చేయాలని కోరారు.


# మొదటి పేజీ తరువాయి

## సామాజిక న్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణ : చంద్రబాబు

800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు.

ఇక టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టుబడి ఉందని ఆయన గుర్తు చేశారు.అంతకుముందు ఎస్సీ వర్గికరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు. ఈ బిల్లును ఆమోదించిన తర్వాత సభను నిరవధికంగా వాయిదా వేశారు.

# వచ్చే ఏడాది మార్చి నాటికి నక్సలిజం కనుమరుగు : అమిత్ షా



న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : వచ్చే మార్చి 31 వరకు నక్సలిజం లేకుండా చేస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మన సైనికులు 'నక్సల్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారని కొనియాడారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 30 మంది నక్సలైట్లు చనిపోయారని తెలిపారు. మోడీ ప్రభుత్వం నక్సలైట్లపై కఠినమైన వైఖరితో ముందుకు సాగుతోందని.. లొంగిపోవడం కోసం అవకాశం కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోలేని మావోయస్టులు పట్ల జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తోందని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశం నక్సల్స్ రహితంగా మారబోతోందని స్పష్టం చేశారు.

# బెట్టింగ్ యాప్స్ వ్యవహారం - దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండపై కేసు నమోదు

## బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటులపై కేసు నమోదు - ఆరుగురు ప్రముఖ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు



అమరావతి, పలనాడు జ్యోతి : బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటులపై కేసులు నమోదవుతున్నాయి. పలువురు ప్రముఖ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసు నమోదైంది. వీరిలో దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నీతూ అగర్వాల్ ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా వీరితో పాటు శ్యామల, శ్రీముఖి, రీతూ చౌదరి, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతికృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నాయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత మొత్తం 25 మందిపై తెలంగాణలోని మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సమాచారం. కాగా బెట్టింగ్‌యాప్స్‌కి సంబంధించి ప్రమోషన్లు చేస్తే సెలబ్రిటీలకు లక్షల్లో డబ్బులొస్తున్నాయి. కొందరు తెలియక బెట్టింగ్ యాప్స్ ప్రమోట్‌చేస్తే, మరి కొంతమంది డబ్బుకోసం చేశారు. బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ గేమ్స్‌ను ప్రమోట్ చేస్తే వారికి వ్యాపార యాడ్ కంటే ఎక్కువ ఇస్తున్నారు. అధికడబ్బుకు ఆశపడి యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, పలువురు యాక్టర్లు ప్రమోట్ చేసి సొమ్ము చేసుకున్నారు. అలాంటి వీడియోలను చూసిన కొందరు సామాన్యులు తమ డబ్బులకు పోగొట్టుకున్నారు. తమ అభిమాన వ్యక్తులు చెప్తుండటంతో, బెట్టింగ్ యాప్?లలో భారీగా పెట్టుబడిపెట్టి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు సైతం చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల ఇలాంటి కేసులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువయ్యాయి. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తున్నారనే కారణంతో అప్పట్లో విశాఖపట్నంలో యూట్యూబర్ లోకల్ బాయ్‌నాని అనే వ్యక్తిపై సైబర్‌క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. అదే విధంగా తెలంగాణలోని సూర్యాపేట జిల్లాకు చెందిన మోటర్‌రైడర్ సన్నీయాదవ్పైనా కేసు నమోదైంది. పలువురు బిగ్‌బాస్ సెలబ్రిటీలు, యూట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, వాళ్ల ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా అకౌంట్లలో బెట్టింగ్ యాప్స్‌ను విచ్చలవిడిగా ప్రమోట్ చేశారు. బెట్టింగ్ యాప్స ప్రచారానికి సంబంధించి ఇప్పటికే తెలంగాణలో కేసులు నమోదయ్యాయి. బెట్టింగ్, గ్యాంబ్లింగ్ ప్రకటనలకు దూరంగా ఉండాలని మీడియా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ ఆదేశాల్ని పాటించకుండా బెట్టింగ్ యాప్ సంస్థలు ప్రమోషన్లు చేయడంతో కేసులు నమోదవుతున్నాయి. ఇటీవల తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే వారిపై యుద్ధం ప్రకటించారు. పలువురు సెలబ్రిటీలు ఆయన్ను కలిసి తెలియక తప్పుచేశామని, క్షమించాలంటూ కోరారు.


# రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తా.. ఇప్పటికే కసరత్తు..: కేటీఆర్ ప్రకటన



హైదరాబాద్, పలనాడు జ్యోతి : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ సూర్యాపేట జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆయనకు భారీ బైక్ ర్యాలీతో బీఆర్‌ఎస్ కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య కార్యకర్తలు సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. వచ్చే ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని తెలిపారు. పాదయాత్ర పై కసరత్తు జరుగుతోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా తన పాదయాత్ర ఉంటుందని చెప్పారు. సూర్యాపేటలో పబ్లిక్ ను చూస్తే పెద్ద బహిరంగ సభకు వచ్చినట్లుగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత స్టార్ట్ అయిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే అధికారమని చెప్పారు. దేశంలో తెలుగు వాళ్లు కూడా ఉన్నారని ఎన్టీఆర్ చాటారని, తెలంగాణ కూడా ఉందని కేసీఆర్ దేశానికి చాటారని అన్నారు. తెలుగు గడ్డపై పుట్టి దేశ రాజకీయాల్లో ప్రభావం చూపిన పార్టీలు టీడీపీ, బీఆర్‌ఎస్ అని తెలిపారు. కేసీఆర్ మోకాళ్ల ఎత్తు కూడా లేని కొందరు అసెంబ్లీలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని చెప్పారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపి వేస్తామని ఎన్ని చెప్పినా చరిత్ర మారదని, కేసిఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదని చెప్పుకొచ్చారు. తొలి 14 ఏళ్లు ఉద్యమ పార్టీగా రాష్ట్రాన్ని సాధించామని అన్నారు. పదేళ్లు రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించామని చెప్పారు. "ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వానికి చెమటలు పట్టిస్తున్నాం. ప్రజల తరఫున బీఆర్‌ఎస్ ప్రభుత్వంతో కొట్లాడుతుంది. పార్టీ పని అయిపోయింది.. ఇక మూత పడతది అన్నారు. కాంగ్రెస్, బీజేపీకి ఎదుర్కొని నిలబడి పోరాడుతున్నాం. చిన్న వయసులో రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. పర్సనాలిటీ పెంచుకుంటారనుకుంటే పర్సెంటేజీలు పెంచుకుంటున్నారు. కాంగ్రెస్ విష ప్రచారాలను నమ్మి ప్రజలు బీఆర్‌ఎస్ ను ఓడగొట్టారు" అని చెప్పారు.

# వ్యవసాయ సీజన్ నాటికి రైతులకు కొత్త ట్రాన్స్ఫార్మర్లు

అమరావతి, పలనాడు జ్యోతి : అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో విద్యుత్ అంశంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు. వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి కొత్త ట్రాన్స్ఫార్మర్లు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఇప్పటికే 22 సబ్‌స్టేషన్లకు టెండర్లు పిలిచామన్నారు. లోడ్ ఆధారంగా రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం 90 శాతం ట్రాన్స్ఫార్మర్లను ఒకే కంపెనీ నుంచి కొనుగోలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అవకాశం కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ట్రాన్స్ఫార్మర్లు తయారు చేసే ఎంఎస్ఎంఈ లను కూడా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నామన్నారు. అవసరం మేరకు కొత్త ట్రాన్స్ఫార్మర్లను, విద్యుత్ స్తంభాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ట్రాన్స్ఫార్మర్ల ధరలను 20శాతం పైగా తగ్గించామని మంత్రి



గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు.

# ఏప్రిల్ 1 నుంచి రానున్న మార్పులివే...



న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.ఈ బడ్జెట్‌లో మధ్య తరగతి వారికి ఆదాయపు పన్నులో భారీ ఉపశమనంతో పాటు అనేక నియమాలలో కీలక మార్పులు చేశారు. ఇవి ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి.. అంటే 2025, ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. ఈ మార్పులో పన్ను మినహాయింపు తోపాటు మూలం పన్ను వసూలు కోసం కొత్త నియమాలు సైతం ఉన్నాయి.

వృద్ధులు,ఇంటి యజమానులకు పెద్ద ఉపశమనం

సీనియర్ సిటిజన్లకు టీడీఎస్ తగ్గింపును రెట్టింపు చేసింది. గతంలో ఇది రూ. 50 వేలుగా ఉండేది. ప్రస్తుతం అది రూ. లక్షకు చేరింది. ప్రస్తుతం ఇది గొప్ప ఉపశమనంగా మారింది. అదే సమయంలో..ఇంటి యజమానులకు సైతం పెద్ద ఉపశమనం లభించింది. అదేమంటే..అద్దె ఆదాయంపై టీడీఎస్ మినహాయింపు పరిమితిని ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 2.4 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంచారు.

విదేశీ లావాదేవీలపై టీసీఎస్ పరిమితి పెంపు

విదేశాల నుంచి లావాదేవీలు చేసే వారికి ఆర్.బి.ఐ సరళీకృత రెమిటెన్స్ పథకానికి టి సి ఎస్ తగ్గింపు పరిమితిని కూడా పెంచారు. గతంలో విదేశాల నుంచి జరిగే లావాదేవీలపై టీసీఎస్‌ను రూ.7 లక్షలకు తగ్గించే వారు, అయితే ప్రస్తుతం దానిని రూ.10 లక్షలకు పెంచారు.

విద్యా రుణంపై టీడీఎస్ తొలగించబడింది

నిర్దిష్ట ఆర్థిక సంస్థల నుంచి విద్యా రుణంపై టి సి ఎస్ మినహాయింపు తొలగించారు. గతంలో రూ.7లక్షల కంటే ఎక్కువ విద్యా రుణాలపై 0.5% టిసిఎస్ తగ్గించబడేది, అయితే రూ.7 లక్షల కంటే ఎక్కువ విద్యా లావాదేవీలపై 5% టి సి ఎస్ తగ్గించబడింది.

డివిడెండ్, మ్యూచువల్ ఫండ్ ఆదాయాలపై పరిమితి

డివిడెండ్ ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.5,000 నుంచి రూ.10,000కి పెంచారు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల నుంచి వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని కూడా ఆర్థిక సంవత్సరానికి రూ.5,000 నుంచి రూ.10,000కి పెంచారు. ఇది కాకుండా..బహుమతికి టీడీఎస్ ను రూ.10,000కు పెంచారు.


గ్యాస్ ధర

చమురు కంపెనీలు ప్రతి నెల మొదటి తేదీన ఎల్పిజి ధరలను సమీక్షిస్తాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1వ తేదీ తెల్లవారుజామున సిలిండర్ ధరలలో మార్పులు సంభవించే అవకాశముంది.

ఏటీఎఫ్ మరియు సిఎన్జి-పిఎన్జి రేట్లు

ప్రతి నెలా మొదటి తేదీన, చమురు కంపెనీలు విమాన ఇంధనం ధరలలో అంటే ఎయిర్ టర్బైన్ ఇంధనం , సిఎన్జి-పిఎన్జి ధరలలో సైతం కొన్ని మార్పులు తీసుకు రానున్నాయి.


# త్వరలో 10,762 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ : హెూం మంత్రి అనిత



అమరావతి :పలనాడు జ్యోతి: త్వరలో 10,762 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేస్తామని హెూం మంత్రి అనిత అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో 16,862 కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. త్వరలో 6,100 ఉద్యోగాల నియామకం పూర్తవుతుందన్నారు. మిగిలిన 10, 762 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అనుమతి రాగానే రిక్రూట్‌మెంట్ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. పోలీసులు ప్రమాదవశాత్తు

చనిపోతే రూ.10-15 లక్షలు కుటుంబానికి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# అవమానాలు భరించలేక రాజీనామా : మర్రి రాజశేఖర్



అమరావతి :పలనాడు జ్యోతి: వైసిపిలో అవమానాలు భరించలేక ఎమ్మెల్సీ పదవీ కాలం ఇంకా నాలుగేళు ఉన్నప్పటికీ రాజీనామా చేశానని మర్రి రాజశేఖర్ తెలిపారు. 14 ఏళ్లు పనిచేసిన పార్టీలో గౌరవం మాత్రమే కోరా అని వివరించారు. పార్టీ నాయకుడు ఎప్పుడూ తన హామీని నిలబెట్టుకోలేదన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారని.. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారన్నారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్‌కు పదవి అంటూ మోసం చేశారు. పార్టీ కోసం నిర్స్వార్థంగా పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదన్నారు. గుంటూరులో 53వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన వారికి తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారని.. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పనిచేసిన నన్ను, కార్యకర్తలను కనీసం సంప్రదించలేదన్నారు. అందుకే వైసిపికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆత్మగౌరవం కోసమే వైసిపి వీడుతున్నానని.. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతానని రాజశేఖర్ తెలిపారు.

# గేట్ లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ నెల్లూరు కుర్రోడు



నెల్లూరు (పలనాడు జ్యోతి )మార్చి 20 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో గేట్‌లో సత్తా చాటిన నెల్లూరు కుర్రోడు.. ఓవైపు జాబ్ చేస్తూనే.. ప్రిపరేషన్ అయ్యి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు లక్ష్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధించొచ్చని మరోసారి రుజువు చేశాడు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆమంచర్లకు చెందిన డాక్టర్ సాదినేని నిఖిల్ చౌదరి. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెస్ట్ పేపర్‌లో మొత్తం 100 మార్కులకు గాను ఏకంగా 96.33 మార్కులు సాధించి ఆలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించాడు నిఖిల్ తండ్రి సాదినేని శ్రీనివాసులు. ఆయన కందుకూరులోని ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో పనిచేస్తున్నారు. తల్లి బిందు మాధవి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. తల్లిదండ్రులు విద్యావంతులు కావడంతో నిఖిల్ కూడా చిన్నప్పట్నుంచే చదువుల్లో చురుకుగా ఉండేవాడు. టెన్త్, ఇంటర్ హైదరాబాద్‌లో చదివాడు.పదో తరగతిలో9.8 సీజీపీఏ, ఇంటర్‌లో 98.6 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. 2017లో నీట్ పరీక్షలో 57వ ర్యాంకు, ఎయిమ్స్ ఎంట్రన్స్ పరీక్షలో 22వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. అనంతరం ఢిల్లీ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు.2024లో ఐఐటీ మద్రాస్‌లో డేటా సైన్స్‌లో ఆన్‌లైన్‌లో డిగ్రీకోర్సు పూర్తి చేశాడు ఓవైపు ఉద్యోగం చేస్తూనే.. ప్రిపరేషన్ బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు సాగాడు. ఆఫీస్ పని పూర్తయ్యాక రోజూనాలుగైదు గంటలు చదివేవాడు.ఇక సెలవురోజుల్లో అయితే ఏడెనిమిదిగంటలు ప్రణాళికాబద్ధంగా ప్రిపరేషన్ సాగించాడు.తాజా ఫలితాల్లో తెలుగు కుర్రోడు సత్తా చాటాడు.

# ఇసనాక కుటుంబ సభ్యులను పరామర్శించిన కొండ్రెడ్డి



నెల్లూరు( పలనాడు జ్యోతి) మార్చి 20 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు విజయ డెయిరి మాజీ డైరెక్టర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసనాక సునీల్ కుమార్ రెడ్డి ఇటీవల కాలంచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తో కలిసి నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి గురువారం కొడవలూరు మండలం యల్లాయిపాలెం గ్రామంలోని ఇసనాక కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇసనాక కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు చిమటా శేషగిరి, వైసిపి నాయకులు బట్టేపాటి నరేంద్ర రెడ్డి, అడపాల మోహన్ కృష్ణ, దేవిరెడ్డి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షాపుల లీజు ద్వారా 54,22,000/- ఆదాయం



అమరావతి పలనాడు జ్యోతి శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గురువారం వివిధ షాపుల లీజు హక్కునుకు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు.సదురు బహిరంగ వేలం పాటలు ద్వారా రూ. 54,22,000/-లు వచ్చాయని ఆలయ ఈవో సునీల్ కుమార్ తెలిపారు. గత సవంత్సరం రూ. 49,44,000/-లు కంటే రూ. 4,78,000/-లు ఆదాయం అధికముగా వచ్చిందన్నారు . సదురు బహిరంగ వేలం పాటలకు పర్యవేక్షణ అధికారిగా ఇ. సత్యనారాయణ రెడ్డి, కార్యనిర్వహణాధికారి, పెదకూరపాడు గ్రూప్ టెంపుల్స్ వారు ప్రత్యేక బాధ్యతులు నిర్వహించియున్నారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం - ఎమ్మార్పీఎస్



అమరావతి: పలనాడు జ్యోతి అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణనకు మంత్రి వర్గం ఆమోదం పై అమరావతి మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు పేరుపోగు వెంకటస్వామి మాదిగ హర్షం వ్యక్తం చేశారు.గురువారం తన నివానంలో ప్రత్యేక నమావేశం నిర్వహించారు.సీఎం చంద్రబాబు వర్గీకరణకు మద్దతు తెలిపి దళిత పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని ఆయన అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేసి సీఎం ఎస్సీల పక్షపాతి అయ్యారని వెంకటస్వామి అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై హర్షం తెలిపిన ఎమ్ ఎస్ ఎఫ్



పెదకూరపాడు: పలనాడు జ్యోతి : అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణనకు మంత్రి వర్గం ఆమోదంపై పలనాడు జిల్లా ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి కంచర్ల జాన బాబు మాదిగ హర్షం వ్యక్తం చేశారు.గురువారంతన నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సీఎం చంద్రబాబు వర్గీకరణకు మద్దతు తెలిపి దళిత పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని ఆయన అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేసి సీఎం ఎస్సీల పక్షపాతి అయ్యారని జాన బాబు మాదిగ అన్నారు.

# టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



కందుకూరు పలనాడు జ్యోతి మార్చి 20:- టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు నందు ఈరోజు ప్రపంచ పక్షుల దినోత్సవం, కళాశాల యొక్క జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ మాట్లాడుతూ పిచ్చుకలు మానవుల యొక్క స్నేహితులని, పర్యావరణ సమతుల్యతకు పిచ్చుకలు ఎంతో దోహద పడుతున్నాయని తెలియజేశారు. ఈనాడు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం వలన పిచ్చుకలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది అని తెలియజేశారు. కళాశాలలో పిచ్చుకల పరిరక్షణకు గుళ్ళు ఏర్పాటు చేసి, గింజలు, నీళ్ల ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జంతు శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఐ అనూష మాట్లాడుతూ పిచ్చుకలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. పిచ్చుకల దినోత్సవం ఏ సందర్భంగా ప్రారంభించారో, ఆ స్ఫూర్తిని కొనసాగించి, గ్రామీణ ప్రాంతాల్లో పిచ్చుకలను కాపాడుకోవాల్సిన ప్రాధాన్యతను విద్యార్థినీ విద్యార్థులు అందరూ వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, అధ్యాపకులు డాక్టర్ ఎన్వి శ్రీహరి,డాక్టర్ కే సుజాత, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి, శ్రీమతి జే జ్యోతి, శ్రీ జి బ్రహ్మయ్య తదితరులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రాజెక్టులో పోలీసు చెకోపోస్టును ప్రారంభిస్తున్న ఎస్ఈ కె.వేంకటరమణ....



రెంటచింతల పలనాడు జ్యోతి రెంటచింతల,( మార్చి 20 ) : విద్యుత్ ప్రాజెక్టు భద్రతే లక్ష్యం గా పనిచేయాలని రేయింబవళ్లు ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉండాలని సత్రశాలలోన నాగార్జునసాగర్ టెయిల్పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఈ కె.వెంకటరమణ కోరారు. గురువారం పవర్ హౌస్ సమీపంలో నూతనంగా నిర్మించిన పోలీసు చెక్ పోస్టును ప్రారంభించారు. ఈ చెక్ పోస్టులో వుండే సిబ్బంది సందర్శకుల రాకపోకలను తప్పని సరిగా పూర్తి చిరునామాతో రికార్డులో నమోదు చేయాలన్నారు.ప్రస్తుతం ఇక్కడ ఎస్పీఎఫ్(స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) సిబ్బంది 17 మంది, జెన్కో సెక్యూరిటీ సిబ్బంది ఆంధ్రావైపు పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం శ్రీనివాసరావు, ఈఈ సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఏడిఈ రత్తయ్య, సుబ్బారావు, జీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 103 కొత్త స్కానర్లు వచ్చేశాయ్ ...

రెంటచింతల పలనాడు జ్యోతి రెంటచింతల, (మార్చి 20) సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో భాగంగా వేలి ముద్రలు పడక లబ్దిదారులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించిన కూటమి ప్రభుత్వం సచివాలయాలకు కొత్త స్కానర్లను అందచేసినట్లు ఎంపీడీవో కె.సరోజనిదేవి చెప్పారు.మండలంలో 11 గ్రామ పంచాయతీలకు గాను 103 వచ్చాయని వాటన్నింటిని పెన్షన్ పంపిణీ చేసే ఉద్యోగులకు అందచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# రెవిన్యూ - ఫారెస్ట్ భూ సమస్యను పరిష్కరించాలి

## రెవిన్యూ ద్వారా పట్టా పొంది సాగు చేసుకుంటున్న రైతులను ఆదుకోవాలి
## సీఎం అభిమానించే అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి
## ఏపీ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే ఆదిమూలం



సత్యవేడు పలనాడు జ్యోతి : ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే కొనేటి ఆదిమూలం ప్రజా సమస్యలపై మరోసారి తన గళాన్ని వినిపించారు. గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ తన సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో రైతులు, రెవెన్యూ శాఖ నుండి పట్టా పొంది, అభివృద్ధి చేసుకొని సాగు చేసుకుంటు న్నారన్నారు. ఇలాంటి భూములను రిజర్వు ఫారెస్ట్ అధికారులు తమవంటూ ఉన్నపలంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఈ భూములకు సదరు రైతులు విద్యుత్ శాఖ నుండి విద్యుత్ స్తంభాలు, మీటర్లను సైతం ఏర్పాటు చేసుకొని సాగు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే సభలో వివరించారు. ప్రధానంగా కేవీబి పురం మండలంలో కళత్తూరు, వేములపాడు, వగత్తూరు గ్రామాలతో పాటు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ఇలాంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందులో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు. రెవిన్యూ పట్టా పొంది సాగు చేసుకుంటూ ఉన్న రైతుల భూములను వదిలేసి, ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకోవచ్చని, ఆక్రమణదారులపై కేసులు పెట్టినా తమకు అభ్యంతరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే శ్రీసిటీ లోని కంపెనీలకు వెళ్ళే రోడ్డు వేయడానికి ఫారెస్ట్ భూములు అంటూ అభ్యంతరం తెలిపితే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి రూ.6.00 లక్షలు నిధులు మంజూరు చేసి హీరో, అపోలో కంపెనీలకు దారి సౌకర్యం కల్పించానని ఎమ్మెల్యే వివరించారు. ఇది ప్రధానమైన సమస్య అయినందున ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నించానన్నారు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల అటవీ, రెవిన్యూ శాఖల మంత్రులు కూర్చొని మాట్లాడి రెవిన్యూ పట్టాలు పొంది అభివృద్ధి చేసుకొని సాగు చేసుకుంటున్న భూముల జోలికి వెళ్లకుండా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, మన ప్రభుత్వం ద్వారా రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిమానించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే విన్నవించారు.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మన దేశం తో పాటు విదేశాలలో సైతం ఘనంగా నిర్వహిస్తున్నారన్న సంగతిని ఎమ్మెల్యే సభకు గుర్తు చేశారు. ఈ సభలో 36 మంది ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు ఉన్నామని, మేమంతా ఆ మహనీయుడు అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ వల్లే ఈ సభకు రాగలిగామని ఎమ్మెల్యే స్మరించుకున్నారు. ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రభుత్వం వారోత్సవంలా, అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరారు.

# షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోండి

- అసెంబ్లీలో ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి
- గత ఎమ్మెల్యే కమిషన్ల కోసం బకాయిలు నిలిపివేశారు
- బకాయిలు చెల్లించి, భూమిని సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు (పలనాడు జ్యోతి) మార్చి 20 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఈరోజు అసెంబ్లీలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరులో 124 ఎకరాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికులకు ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆమె కోవూరు షుగర్ ఫ్యాక్టరీ అంశంపై మాట్లాడారు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకుని, వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఆమె విజ్ఞప్తి చేశారు కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో గతంలో మూడు వేల మంది కార్మికులుపనిచేసేవారన్నారు. వారిలో చాలామంది ఇప్పటికే మరణించారని చెప్పారు. పనిచేసిన కార్మికుల జీతాల బకాయిలు రూ.20 కోట్ల వరకు ఉన్నాయన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యే అని చెప్పుకుతిరిగే మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కమిషన్ల కోసం కార్మికుల బకాయిలు చెల్లించకుండా నిలిపివేశారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికుల బకాయిలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. అదేవిధంగా 124 ఎకరాల షుగర్ ఫ్యాక్టరీ భూములను సద్వినియోగం చేసుకుని ఆదాయం పెంచుకునే వీలుందని, ఇప్పటికే ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చామన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉందని, ఇందులో సరైన మౌలిక సదుపాయాలు లేక కంపెనీలు సరిగా రావడం లేదన్నారు. సెజ్‌లో సదుపాయాలు కల్పిస్తే పరిశ్రమలు తరలివచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని, ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# పౌష్టికాహారం ప్రాముఖ్యత పై అంగన్వాడీలకి అవగాహన

## మూడు రోజుల శిక్షణ కార్యక్రమం,





ఎటపాక (పలనాడు జ్యోతి) మార్చ్ 20 జ్యోతి ప్రజ్వలన చేసిన సిడీపీఓ విజయ గౌరి తేదీ: 20.03.2025 నుంచి 22.03.25 వరకు పౌష్టికాహారంపై దృష్టి సారించడంతోపాటు ప్రీస్కూల్ విద్య నాణ్యతను మెరుగుపరచడానికి అంగన్వాడీ కార్యకర్తలకు కేజీబీవీ ఎటపాక నందు ఫోషన్ భి పడాయి భి శిక్షణ కార్యక్రమంని సీడీపీఓ శ్రీమతి పి విజయ గౌరి గారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్యాచ్ కు 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ ల ద్వారా పౌష్టికహారం ప్రాముఖ్యత, నవచేతన మోడల్ గృహ సందర్శనలు, ఆదర్శిలా ప్రిస్కూల్ విద్య, గ్రోత్ మానిటరింగ్, అభివృద్ధి డోమైన్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పై మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్, నేషనల్ ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కరికులమ్ (3-6 సంవత్సరాలు) 2024 మరియు నేషనల్ ఎర్లీ చైల్డ్ హుడ్ స్టిమ్యులేషన్ ఫ్రేమ్ వర్క్ (పుట్టుక నుండి 3 సంవత్సరాలు) 2024 యొక్క సిఫార్సులకు అనుగుణంగా శిక్షణ ప్రణాళిక చేయబడిందని, అంగన్వాడీలలో విద్య నాణ్యతను మెరుగు పరిచే లక్ష్యంతో ఫోషన్ భి పడాయి భి శిక్షణ జరుగుతుంది

అని లు ఏ ఆటంకాలు లేకుండా 3 రోజుల శిక్షణ పూర్తి చెయ్యాలని అంగన్వాడీ కార్యకర్తలు అందరూ హాజరై శ్రద్ధగా ట్రైనింగ్ అవ్వి ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని జ్యోతి ప్రజ్వాలణం చేసి సీడీపీఓ గారు కోరారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ పి. విజయగౌరీ గారు, పర్యవేక్షణ అధికారులు ప్రియాంక, రాధ, పార్వతి, బీపీసీ రమణమ్మ యూడీసీ మురళి రవి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గున్నారు.

# రాయలసీమ సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి



కడప :పలనాడు జ్యోతి: రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి డిమాండ్ చేశారు. మిషన్ రాయలసీమను అమలు చేయాలని కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో విజయ జ్యోతి మాట్లాడారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి తాగునీరు, సాగునీరు, విద్య, ఆరోగ్య రంగాలు, ఉపాధి, వ్యవసాయం, పండ్ల తోటల సాగు వంటి కీలక రంగాలకు తక్షణ ప్రాధాన్యత ఇవ్వాలని చేశారు.రాయలసీమను విత్తన రాజధానిగా ప్రకటించి, కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా, కియా, ఇసుజు వంటి ప్రధాన కంపెనీలను ఆకర్షించి రాయలసీమను ఆటోమొబైల్ హబ్‌గా మార్చాలని సూచించారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శుక్రవారం.21.03.2025

# నవోదయ 2.0 ప్రచార రధము



అమలాపురం పలనాడు జ్యోతి మార్చ్ 20 బీసారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నవోదయం 2. నిమిత్తం 1).కామనగరువు, 2) రెడ్డిపల్లి 3).వడ్డిగూడెం 4).రంగాపురం 6). తండవపల్లి గ్రామాలలో నాటుసారా తయారు చేయుట వలన అమ్ముట వలన త్రాగుట వలన కలిగే నష్టాలను వివరిస్తూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అమలాపురం వారి ఆధ్వర్యంలో ప్రచారం చేసస్తూ, తిరిగి బ్యానర్లు స్టిక్కర్లు అతికించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆ గ్రామాల సచివాలయ సిబ్బంది, అమలాపురం ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ వీటీ వీవి సత్యనారాయణ ,ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ అయినా పి బాలాజీ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# మంగమూరు ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో అజయ్ పుట్టినరోజువేడుకలు చేసిన జనసైనికులు








కావలి పలనాడు జ్యోతి కావలి:-నెల్లూరు పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ గౌరవనీయులు వేములపాటి అజయ్ కుమార్ 68 వ పుట్టినరోజును కావలి సమీపంలో ఉన్నటువంటి ముంగమూరు ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మరియు కావలి అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు సమ్మను వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగింది. దీనికి సుమారు 50 మందికి చికెన్ బిర్యానీ భోజన సదుపాయాలు తోట రాజేష్ ఏర్పాటు చేయగా, ఫ్రూట్స్ తదితర వస్తువులను ఎనిమిదో వార్డు ఇంచార్జ్ సాజిద్ ఏర్పాటు చేయడం జరిగినది. వారికి ధన్యవాదాలు.ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అజయ్ రాకముందు నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఎవరికి వారి యమునా తీరే అనే సందంగా ఉండేదని, ఆయన వచ్చిన తర్వాత జనసేన పార్టీని నెల్లూరు జిల్లా లో ఉన్నటువంటి 10 నియోజకవర్గాలను ఒక తాటి మీదికి తీసుకొచ్చి జనసేన పార్టీని బలోపేతం చేస్తున్నారని చెప్పారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు కూడా ఆయన వచ్చిన తర్వాత సంఖ్య గణనీయంగా పెంచారని చెప్పారు .ఈ సందర్భంగా పాల్గొన్న సైనికులు, పార్టీ సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి తోట చరణ్, సీనియర్ నాయకులు పాలడుగు వెంకటేశ్వరరావు, 29వ వార్డు ఇంచార్జ్ జానీ, 22 వ ఇంచార్జ్ షేక్ షమీ, 16వ వార్డు ఇంచార్జ్ షేక్ జిలాని, జిల్లెల కొండయ్య, సోమిశెట్టి భాస్కర్ ,ముద్రకొలను శ్రీను, వీర మహిళ జ్యోతి తదితరులు పాల్గొనడం జరిగింది.

# జనసైనికుల బిడ్డలకు విద్యనందిస్తూ వేములపాటి అజయన్న జన్మదిన వేడుకలు




నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 20 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో నెల్లూరు సిటీ జనసేన క్రియాశీలక సభ్యుడు చెరుకూరు సుబ్బు అకాల మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా వారి బిడ్డలకి ఫీజు కట్టి... శుభకార్యాలందు వేడుకలకు దూరంగా సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయండి అన్న జనసేన నాయకులు ఏపీ టెట్కో చైర్మన్ నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ జన్మదిన సందర్భంగా ఈ రోజున స్కూల్ యాజమాన్యానికి మిగిలిన ఫీజు బకాయి చెల్లించి ప్రతి జన సైనికుని కుటుంబానికి మద్దతుగా నిలవాలన్న వారి సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి,నెల్లూరు సిటీ పర్యవేక్షకులు కిషోర్ గునుకుల అండగా నిలబడినందుకు కృతజ్ఞతలు తెలిపి జనసేన నాయకులు వేముల పాటి అజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

# సోలార్ వాడకం ఆరోగ్యానికి, డబ్బు ఆదా

విజయనగరం:పలనాడు జ్యోతి: ప్రధానమంత్రి సూర్య ఘర్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎ పి ఈ పీ డి సి ఎల్ ఎడీఈ కిరణ్ కుమార్ కోరారు. గురువారం గాజులు రేగా లో అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రధాని మంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ వినియోగం వలన విద్యుత్ బిల్లులు తక్కువ రావడం జరుగుతుందన్నారు. దీంతో సోలార్ విద్యుత్ వినియోగం ఆరోగ్యానికి హాని కలిగించేది కాదన్నారు. ఇంటి పైన సోలార్ అమర్చుకోవడం ద్వారా కోతలకు ఆస్కారం ఉండద్నారు. సోలార్ వాడకం అంటే డబ్బు ఆదాతో పాటు ఆరోగ్య కరమనీ, సబ్సిడీ ద్వారా అందిస్తున్న ప్రధాని మంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజల కోసం కోసం ఆధార్ క్యాంపులు నిర్వహించబడును ఎంపీడీవో



విడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 20 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం వావిళ్ళ గ్రామంలోని సచివాలయం నందు ఆధార్ సెంటర్ ను (21-03-2025)ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అధికారి పి నగేష్ కుమారి గురువారం ప్రకటన తెలిపారు కావున సంబంధిత గ్రామపంచాయతీలోని ప్రజలందరూ సదరు క్యాంపును సద్విని చేసుకోవాల్సిందిగా విడవలూరు ఎంపీడీవో పి నగేష్ కుమారి కోరడమైనది

# దగదర్తి మండలం కార్యాలయం వద్ద రైతుల ఆందోళన.....

### చంద్రబాబు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న ఇరిగేషన్ అధికారులు



కావలి పలనాడు జ్యోతి దగదర్తిలో జరుగుతుంది రైతుల సమస్య దీనిని రాజకీయం చేయవద్దు... ఇది రైతు ప్రభుత్వం - ఇరిగేషన్ అధికారులు రైతులకు సమాధానం చెప్పాలి - రైతులను నిర్లక్ష్యం చేస్తే సహించం దగదర్తి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షకు కూర్చున్న రైతులు

# ప్యాడిసన్ పేటలో ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు



కావలి పలనాడు జ్యోతి: దగదర్తి మండలం, పెదపుత్తెడు పంచాయతీ ప్యాడిసన్ పేటలో ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ రవీంద్ర నాయుడు ని ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యంగా అక్కడి వారికి గృహ నిర్మాణానికి అవసరమైన రేకులు, సిమెంట్ రవీంద్ర నాయుడు తన సొంత నిధులతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వీరితోపాటు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కంచర్ల కృష్ణ, పార్టీ శ్రేణులు కోనంకి శివయ్య, సారథి, మనుబోతుల హరీష్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నూతన భవనం నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎంపీపీ సర్పంచ్



బైరెడ్డిపల్లి : పలనాడు జ్యోతి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా కమ్యూనిటీ భవనం ఎంపీపీ నిధులతో ప్రారంభించారు. గురువారం పైకప్పుగా మోల్డింగ్ వేస్తున్న తరుణంలో స్థానిక ఎంపీపీ మొగసాల రెడ్డప్ప సర్పంచ్ కొమ్ము వెంకటేష్ భవనం వద్దకు చేరుకుని నిర్మాణం పనులను పరిశీలించి అక్కడ పనిచేస్తున్న కూలీలకు ఎండలు దృష్టిలో పెట్టుకొని మజ్జిగ ప్యాకెట్లను అందించారు. అక్కడ పనిచేస్తున్న మేస్త్రిలు కాంట్రాక్టర్లకు భవనం నిర్మాణ పనుల్లో పని నాణ్యతగా ఉండేలా చూసుకుంటూ త్వరలో కమ్యూనిటీ భవనం పూర్తి చేయాలని ఎంపీపీ మొగసాల రెడ్డప్ప వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు స్థానిక సర్పంచ్ కొమ్ము వెంకటేష్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్ వార్డు నెంబర్ తబ్బు, వారి వెంట వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సి ఆర్ జడ్ పరిధిలో చెరువులు తొలగించాలని ప్రయత్నం, అడ్డుకొన్న రైతులు, అధికారులు ఒక రోజు గడువు..






సఖినేటిపల్లి పలనాడు జ్యోతి,మార్చ్ 20: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానం పంచాయితీలో సి ఆర్ జడ్ పరిధిలో 200 మీటర్ల ప్రాంతంలో ఉన్న చెరువులు తొలగించాలని ప్రభుత్వ అధికారులు సూచించారు. దానిని అడ్డుకొన్న రైతులు ప్రాణాలైనా ఉదులుతాం కానీ చెరువులు కొట్టనివ్వమని భీస్మమించుకొని కూర్చున్నారు. అధికారులు, రైతుల మధ్య వాదోపాలు జరిగిబావి. మధ్యలో కలక్టర్ తో సంభాషించి, ఒకా రోజు గడువు ఇచ్చి ప్రశాంతం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ ఓ వెంకటేశ్వరరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, ఎస్ ఐ దుర్గా శ్రీనివాసు, డిటీ భాస్కర్, ఆర్ ఐ రామరాజు, రెవెన్యూ అధికారులు, రైతులు, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత లక్ష్యం సామాన్యుడు, సమాజ శ్రేయస్సుకై.. - - మాగులూరి భానుప్రకాష్ ఎన్నారై యూఎస్ఏ



పెదకూరపాడు, పలనాడు జ్యోతి: మానవ మేధస్సుతో ఆవిష్కరించబడిన విజ్ఞాన, సాంకేతికత ఈనాడు అద్భుతాలు సృష్టిస్తుంది. ప్రతి దశలో మనిషి జీవితంలో అంతర్భాగమైంది.. అంతరిక్షంలో కూడా ఈనాడు అద్భుతాలు చేస్తూ ప్రగతి సాధిస్తున్నారు.. ఇదే ఒరవడిని సామాన్యుడి కోసం, సమాజ శ్రేయస్సుకోసం ఉపయోగపడటమే..లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, సాంకేతిక దిగ్గజం, బిల్ గేట్స్ సంయుక్తంగా సాంకేతిక పరిజ్ఞానం, ప్రగతిశీల ప్రణాళిక, మానవతా దృక్పథం కలిపి ప్రజల సంక్షేమానికి చేయూతనందించాలని నవ్యాంధ్ర పురోగతికి ఒక బలమైన పునాదిని నిర్మిస్తూ.. విద్య, వైద్యం, వ్యవసాయం, సుపరిపాలన వంటి ముఖ్య, ప్రభావిత రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తద్వారా మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన విద్య, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పారదర్శకమైన పరిపాలన వంటివి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి కొత్త ఒరవడితో, మనిషి పురోగతిని వున్నత శిఖరాలకు చేర్చాలని చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం..

# కుల గణన చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే: జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి (మార్చ్ 20)పల్నాడు జ్యోతి కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభ, శాసనమండలిలో ఆమోదం,బీసీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన వేళ,హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయించిన సందర్భంగా గురువారం పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి దిశనిర్దేశంలో,నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు హాఫీజ్ పెట్ వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులు .బట్టి విక్రమార్క,దుద్దిల శ్రీధర్ బాబు .దామోదర రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్ గడ్డం ప్రసాద్,ఎమ్మెల్సీ.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,నగర మేయర్ ,గద్వాల్ విజయలక్ష్మి చిత్రపటాలకు నియోజకవర్గ నాయులులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ నాయకులు మాట్లాడుతూ బీసీలు/ఎస్సీల/మైనారిటీలు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా లబ్ధి పొందాలని.ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని,సీఎం రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని,ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని,బీసీ కులగణన/ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,పూజారి,కనకమామిడి నరేందర్ గౌడ్,సయ్యద్ సత్తార్ హుస్సేన్,సుదర్శన్,సయ్యద్ తహెర్ హుస్సేన్,జమీర్, శేరిలింగంపల్లి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్,రవి, జంగయ్య,బాజి, జోషేప్,రవి, సంజు, కమోజీ, కనకారెడ్డి, జలీల్,సురేందర్ గౌడ్, కె.వెంకటేష్, మల్లేష్,పాషా, మౌలానా,దాసు,శంకర్,యూనిస్,ప్రభు గౌడ్,ప్రవీణ్,వెంకటేష్ ముదిరాజ్,దిలీప్,తిరుపతయ్య,ముజీబ్,నవీన్ యాదవ్, యాదగిరి,మహిళలు శిరీష,శ్రావణి,ఆశ, నవమి, అమరావతి, రామలక్ష్మక్, మహాలక్ష్మి, రమాదేవి, అన్నపూర్ణ, చంద్రకళ, పర్వీన్,కృష్ణ వేణి, రేణుక, రాధ, పుష్పాలత, పల్లవి,రాములమ్మ, బుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అయినవిల్లి మండల సర్వసభ్య సమావేశం








అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 20 : అయినవిల్లి మండలం సర్వసభ్య సమావేశం ఎంపీపీ మట్టపర్తి నాగ గౌరీ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా వివిధ మండల శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగలక్ష్మమ్మ మాట్లాడుతూ రీ సర్వే సిరిపల్లెలో జరుగుతుందని, సోమవారం నుండి పోతు కుర్రు గ్రామంలో ప్రారంభమవుతుందని రైతులందరూ సహకరించాలని కోరారు. చెత్త సేకరణ లో భాగంగా తొత్తరమూడి వీరవల్లిపాలెం తదితర గ్రామాలకు ప్రభుత్వ భూమి గుర్తించి ఇవ్వాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని ఆమె ఆదేశించారు.నేదునూరు గ్రామంలో చెత్త సేకరణ కొరకు మూడు చక్రాల బండిని విరాళంగా ఇచ్చిన ఎంపిటీసీని అభినందించారు. అయినవిల్లి నూతన ఎస్సై శాస్త్రి మాట్లాడుతూ యాక్సిడెంట్లు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి అతి ప్రమాదకరమైన వస్తువని, ఎక్కడైనా గంజాయి ఉన్నట్లయితే వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని కోరారు. సెల్ఫోన్ వాడకం విషయంలో జాగ్రత్తలు అవసరమని తెలియని మెసేజ్లు ,లింకులు క్లిక్ చేయవద్దని, దానివల్ల సైబర్ నేరగాళ్లు ఉచ్చులో పడవద్దని , ఎదవ పలికారు. ఈ సమావేశంలో అయినవిల్లికి చెందిన కాకర శ్రీనివాస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో ఆయనను సన్మానించారు. సన్మానం ముగిసిన వెంటనే మాజీ జెడ్పిటిసి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు సమావేశంలోకి వచ్చి ఎంపీపీని ప్రశ్నించగా ఆమె సమావేశంలోకి వచ్చి మాట్లాడేందుకు మీరు ఎవరు అని ఎదురు ప్రశ్నించడంతో వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఎంపీడీవో అని పర్మిషన్ తీసుకుని వచ్చామని సమాధానం ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ సమావేశం ఇంకా పూర్తి కాలేదని సమావేశం అయిన వెంటనే సభ్యులందరూ విందు స్వీకరించి వెళ్లాలని కోరారు. ఈ సమావేశం లో డ్రెయిన్స్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి ,ఐసి డిఎస్ ఉద్యానవన శాఖ ,పంచాయతీ విస్తరణ అధికారి, హౌసింగ్ డీఈ, ఎండోమెంట్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం.21.03.2025

# నిడదవోలులో 11 కేజీల గంజాయి స్వాధీనం, ఆరుగురు యువకుల అరెస్టు







రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: మార్చ్:20, నిడదవోలులో పోలీసులు భారీ గంజాయి ముఠాను పట్టుకున్నారు. నిడదవోలు పట్టణ శివారులోని వై.ఎస్.ఆర్. కాలనీ వద్ద గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు యువకులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 11.045 కిలోల గంజాయిని, ఒక హోండా యాక్టివా మోటార్ సైకిల్, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ. 55,225/- ఉంటుందని పోలీసులు తెలిపారు.

అరెస్టు అయిన యువకుల వివరాలు:

దాసరి పృధ్వి వెంకట సాయి నితీష్ (21), కుమ్మరివీధి, నిడదవోలు

గడిచుకోట భానుప్రకాష్ (20), జగన్నాథ కాలనీ, నిడదవోలు

షేక్ బషీర్ (17), వై.ఎస్.ఆర్. కాలనీ, నిడదవోలు

అక్కాబత్తుల బాలు (19), చర్చిపేట, నిడదవోలు

మద్దాల భాను ప్రకాష్ (21), సింగవరం, నిడదవోలు మండలం

పడాల భాగ్య శివ సుబ్రహ్మణ్యం (25) తిమ్మరాజుపాలెం, నిడదవోలు మండలం

పోలీసుల సమాచారం ప్రకారం, నిడదవోలు పట్టణ శివారు వై.ఎస్.ఆర్. కాలనీలోని మానే గాంధీ గిరి వరి పొలం పంపు షెడ్డు వద్ద గంజాయిని అక్రమంగా కలిగి ఉన్నారనే సమాచారం అందుకున్నారు. నిడదవోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 6 మంది యువకులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి సుమారు 11 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ మేరకు నిడదవోలు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కేసును నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వి జి తిలక్ దర్యాప్తు చేస్తున్నారు. యువత గంజాయి, మద్యపానం, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ఉండేందుకు ప్రత్యేక దృష్టి సారించి, గంజాయి అక్రమ రవాణాను, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో నిడదవోలు టౌన్ ఎస్ఐ జి.ఎస్.ఆర్.కె. పరమహంస, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి విక్రయదారులు, రవాణాదారులు, వినియోగదారుల డేటా సిద్ధం చేశామని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. చట్టవిరుద్ధంగా మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా, విక్రయించినా, తయారు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే, వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మహిళల మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో అండగా మీతో పోలీస్ ఉన్నట్లే





భీమవరం: పలనాడు జ్యోతి: మార్చ్:20, నూతనంగా ఏర్పాటు చేసిన ఈ శక్తి టీమ్ లను జిల్లా ఎస్పీ గారు జెండా ఊపి ప్రాంభించి, శక్తి బృందాలలో విధులు నిర్వహించు సిబ్బందికి వారు చేయవలసిన విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలు, పాటించవలసిన నియమ నిబంధనలు గూర్చి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేసామని ఎస్పీ తెలిపారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా ఉంటుందని, ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదన్నారు. మహిళల రక్షణకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలను చేపట్టడంతో పాటు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తుందని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు బృందాలు ప్రధాన కార్యాలయం - 2, భీమవరం -1, నర్సాపురం -1, తాడేపల్లిగూడెం -1 సబ్ డివిజన్లలో విధులు నిర్వర్తిస్తాయన్నారు. ఈ టీమ్స్ లో ఎస్సై నేతృత్వంలో మొత్తం ఆరుగురు సభ్యులు ఉంటారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తాయన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళ్తాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంనకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపడతారు అని సూచించారు.

# సత్తిబాబు పింఛన్ మంజూరుకు టిడిపి నేతలు ఆరా! వచ్చే నెలలో మంజూరుకు హామీ



రాజమహేంద్రవరం:జిల్లా పలనాడు జ్యోతి: మార్చ్:20, కడియం మండలం జేగురుపాడుకు చెందిన నాగిరెడ్డి సత్తిబాబు రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో మంచంపై కదలలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ పింఛను మంజూరు కాకపోవడం పై టిడిపి నేతలు స్పందించారు.నలభై ఏళ్ల యువకుడైన సత్తిబాబు అవయవాలన్ని చచ్చుపడిపోయి తీవ్ర అనారోగ్యంతో మంచం మీదే జీవచ్ఛవంలా ఉంటున్నా పించను మంజూరు కాకపోవడంపై మీడియా, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను చూసిన ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, టిడిపి వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ లు బుధవారం బాధితుని ఇంటికి వెళ్లారు. సత్తిబాబు ఆరోగ్య పరిస్థితిని చూసి వారు చలించిపోయారు.ఈ పింఛను ఎక్కడ ఆగింది అనేదానిపై జిల్లా వైద్య అధికారులతో ఫోన్లో చర్చించారు.అమరావతి లోనే ఆగినట్లు ఉన్నత అధికారులు ధ్రువీకరించారు. చిన్న సాంకేతిక లోపంతో బెడ్ రీడ్ పేషెంట్లకు ఇచ్చే నెలకు రూ.15 వేలు పింఛను మంజూరు అవ్వలేదని గుర్తించారు. అయితే ఆ విషయం కింది స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వకపోవడం వల్ల దానిని సరిచేసుకునే అవకాశాలు లేక నెలల తరబడి పింఛన్ కోసం వీరంతా ఎదురుచూస్తున్నారు. ఆ సమస్యని పరిశీలించి వచ్చే నెలలోనే పించను వచ్చే ఏర్పాటు చేస్తామని ఎంపీపీ ప్రసాద్, డాక్టర్ గోరంట్ల వారికి హామీ ఇచ్చారు. అలాగే న్యూరో సర్జన్ అయినటువంటి డాక్టర్ గోరంట్ల సత్తిబాబు మెడికల్ రిపోర్టులన్నీ పరిశీలించారు. తగు వైద్య సూచనలు కుటుంబ సభ్యులకి ఇచ్చారు. అలాగే ఇందుకు అవసరమైన కొన్ని మందులను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఎంపీపీ ప్రసాద్ స్థానిక వైద్యులతో చర్చించి ఇక్కడ అందుబాటులో ఉండే కొన్ని మందుల కిట్లు వారం వారం ఇచ్చేందుకు ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఏమైనా సాంకేతిక లోపం ఉంటే వాటి వివరాలు కింది స్థాయికి చేరవేస్తే సరిచేసుకునే అవకాశం ఉంటుందని కానీ కొందరు అధికారులు అలా చేయకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయన్నారు.సమాచారం ఇవ్వకుండా పక్కన పెట్టడం వల్ల సత్తిబాబు పించను మంజూరు కాలేదన్నారు. దీనిపై రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కూడా సీరియస్ గా ఉన్నారని వీలైనంత వేగంగా మంజూరు చేస్తారని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, ఎంపీటీసీ నాగిరెడ్డి సూర్య రామకృష్ణ, ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, కూటమి నాయకులు మర్రిడి రమేష్, కర్రి చినబాబు, కొక్కిరమెట్ల శ్రీను,రంకిరెడ్డి చిట్టియ్య,దుడే సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# దోపిడీ జరగకుండా పోలీసులు అడ్డుకట్ట - రెండు పిస్టళ్లు, 17 బుల్లెట్లు స్వాధీనం



కాకినాడ పలనాడు జ్యోతి: మార్చ్:20,ఒకేసారి జీవితంలో ఏదో ఒక దొంగతనం చేసి స్థిరపడిపోవాలనే దురాలోచనకు కాకినాడ పోలీసులు అడ్డుకట్ట వేశారు. బ్యాంక్ లేదా ఏటీఎంలను దోచేద్దాం అనుకున్న ఒక పాత నేరస్తుడిని కాకినాడ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి విషయాలను బుధవారం కాకినాడ జిల్లా పోలీసు అధికారి జి బిందు మాధవ్ సర్పవరం పోలీస్ స్టేషన్లో కేసుకు సంబంధించి విషయాలను విలేకరులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విశాఖపట్నంకు చెందిన చిటికెల నాగేశ్వరరావు గతంలో చైతన్య గోదావరి బ్యాంక్లో ఉద్యోగం చేసేవాడని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేసేటప్పుడు ఆన్లైన్ బెట్టింగ్ ఇతర వ్యసనాలకు అలవాటుపడి సుమారు 900 గ్రాముల బంగారాన్ని వాడుకుని అధికార దుర్వినియోగం చేశాడని చెప్పారు. దాంతో అతని బ్యాంక్ అధికారులు సస్పెండ్ చేశారని తెలిపారు. ఈ క్రమంలో అతనికి ఉన్న చెడు వ్యసనాలు కారణంగా అతను గతంలో పనిచేసిన ఏలేశ్వరంలోని చైతన్య గోదావరి బ్యాంక్ ఎటిఎం నుండి దొంగతనంగా పాస్ కోడ్ ఉపయోగించి రెండు లక్షల 30 వేల రూపాయలు దొంగతనంతో పాటు ఒకసారి మెడలో గొలుసు దొంగలించడం, నాలుగు సార్లు రాత్రి నేరాలు చేయడం, ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు ఎస్పీ చెప్పారు. చిటికెల నాగేశ్వరరావుపై ఐదు ప్రాంతా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనట్లు చెప్పారు. ఒకేసారి జీవితంలో స్థిరపడిపోదామనే ఉద్దేశంతో యూట్యూబ్ ద్వారా తెలుసుకొని బీహార్లోని ముంగర్ ఏరియాకి వెళ్లి రెండు పిస్టళ్ళు (తుపాకులు), 17 బుల్లెట్లను కొనుగోలు చేశారన్నారు. ఈ క్రమంలో దోపిడీ చేసేందుకు ప్రయత్నం చేస్తూ విశాఖపట్నం సిటీ, రూరల్ ప్రాంతాలతో పాటు నర్సీపట్నం, ఆంధ్ర- తమిళనాడు బోర్డర్ల వద్ద రెక్కీలు నిర్వహించాడని చెప్పారు.

# శక్తి యాప్ మహిళల భద్రతకు రక్షణ కవచం ఎస్పీ నరసింహ కిషోర్







రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: మార్చ్:20, జిల్లా లో మహిళలు, బాలికల భద్రతకు రక్షణ కవచంగా శక్తి యాప్" పనిచేస్తుందని జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపారు. యాప్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రవేశపెట్టింది. రాజమండ్రి ఎస్పీ కార్యాలయంలో జరిగిన "శక్తి టీం" ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎస్పీ, ఈ యాప్ ఉపయోగం, దాని ద్వారా మహిళలు ఎలా రక్షణ పొందగలరో వివరిస్తూ మీడియాతో మాట్లాడారు.ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో మహిళ రక్షణ కోసం ఎన్నో చర్యలు తీసుకున్నామని వివరించారు. "మా జిల్లాలో మహిళలు, బాలికలు, విద్యార్థినుల భద్రత కోసం ఐదు సబ్ డివిజన్లలో మహిళ రక్షక దళాలు ఏర్పాటు చేసాం. అదేవిధంగా, జిల్లా వ్యాప్తంగా మరో రెండు ప్రత్యేక మహిళ రక్షక దళాలను నియమించాం. ఈ చర్యలు మహిళలు, బాలికలు, విద్యార్థినులపై జరిగే వేధింపులు, హింసాత్మక ఘటనలను నివారించడానికి బాగా ఉపయోగపడతాయి, అని ఆయన చెప్పారు.శక్తి యాప్ యొక్క ఉపయోగాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "శక్తి యాప్ మహిళలకు అత్యవసర సమయంలో ముఖ్యమైన ఆపద సహాయం అందిస్తుంది. ఈ యాప్ ఉపయోగించడం ద్వారా మహిళలు తమకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్కు తక్షణం సమాచారం ఇవ్వగలరు. అపరిచితుల నుంచి వేధింపులు, అత్యాచారాలు లేదా ఇతర హింసాత్మక ఘటనలు ఎదుర్కొన్నప్పుడు, మహిళలు ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేసి తమ పరిస్థితిని తెలియజేసి పోలీసులకు సాయాన్ని పొందవచ్చు. యాప్ ద్వారా, మహిళలు రాత్రి 10:30 గంటల తర్వాత బయట ఉండకపోవాలని సూచించిన ఎస్పీ, "ఒక్కొక్క మహిళ, విద్యార్థిని తమ ఫోన్లో 'శక్తి యాప్'ను ఇన్స్టాల్ చేసుకొని ఆపద సమయంలో ఉపయోగించుకోవాలని సూచిస్తున్నాను," ఈ యాప్ ద్వారా, పోలీసుల సహాయం తక్షణమే అందే అవకాశం ఉంటుంది. ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే, పోలీస్ కంట్రోల్ రూమ్ వాటి స్థానాన్ని గుర్తించి అప్రమత్తమై ఆపద స్థలానికి చేరుకొని రక్షణ కల్పించడమవుతుంది. "పోలీసు బృందాలు నైట్ షెల్టర్లను కూడా అందుబాటులో ఉంచాయి. ప్రతి మండలంలో ఒకటి చొప్పున నైట్ షెల్టర్లు ఏర్పాటు చేస్తున్నాం," అని ఎస్పీ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో, 7 శక్తి బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాల్లో 6 మంది సభ్యులు ఉంటారు, ఒక్కో బృందానికి ఒక ఎస్సై ఇన్చార్జిగా ఉంటాడు. "ఈ బృందాలు అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు, బాలికలకు, విద్యార్థినులకు రక్షణ కల్పించడానికి సిద్ధంగా ఉంటాయి. జిల్లా వ్యాప్తంగా గస్తీలు నిర్వహించడం ద్వారా మహిళలు, బాలికలు, విద్యార్థినులు మరింత భద్రత పొందగలుగుతారు," అని ఎస్పీ చెప్పారు. శక్తి యాప్" ద్వారా మహిళలు మరింత భద్రతఈ యాప్ ద్వారా, జిల్లా మహిళలు, బాలికలు, విద్యార్థినులు, ఉద్యోగినులు, గృహిణులు తమ జీవితాల్లో ఎదుర్కొనే ఏమైనా అశాంతి లేదా ప్రమాదం ఉన్నప్పుడు, పోలీస్ సహాయం పొందగలుగుతారు. "మా ప్రాధాన్యత మహిళల రక్షణ. శక్తి యాప్ ఈ ఉద్దేశాన్ని నెరవేర్చడంలో చాలా కీలకంగా పనిచేస్తుంది," అని నరసింహ కిషోర్ అన్నారు. ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు, బాలికలు, ఉద్యోగినులు, గృహిణులు తమ ఫోన్లలో "శక్తి యాప్"ను ఇన్స్టాల్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో, మహిళలు తమ పరిసరాల్లో గానీ, రోడ్డుపై గానీ ఉన్నప్పుడు ఈ యాప్ ద్వారా పోలీస్ సహాయం పొందవచ్చు. కార్యక్రమంలో, పోలీస్ అధికారులతో పాటు, వివిధ మహిళా సంఘాలు, గృహిణులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కడియంలో నలుగురు సచివాలయ కార్యదర్శిలకు పదోన్నతి









రాజమహేంద్రవరంపలనాడు జ్యోతి: మార్చ్:20, రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థలో కస్టర్ల విధానం రద్దు చేసి ప్రతి పంచాయతీకి కార్యదర్శి ఉండే విధంగా తీసుకున్ననిర్ణయంమేరకుతూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలో నలుగురు సచివాలయ గ్రేడ్-5 కార్యదర్శులకు గ్రామపంచాయతీ గ్రేడ్-4 కార్యదర్శులుగా పదోన్నతి వచ్చింది. కాకినాడ జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన కౌన్సిలింగ్ లో దామిరెడ్డిపల్లి సచివాలయ కార్యదర్శి బొర్రా ప్రభాకర్ ను రాజానగరం మండలం నామవరం పంచాయతీ కార్యదర్శిగా నియమించారు. అలాగే వేమగిరి సచివాలయం-3 కార్యదర్శి దేగల పాపారాయుడు ను అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం సూరంపాలెం పంచాయతీకి, కడియం సచివాలయం 4 కార్యదర్శి ఎల్ శివబాబు ను కూనవరం మండలం రేగులపాడు పంచాయతీకి,కడియం సచివాలయం 3 కార్యదర్శి ఎస్ నాగమల్లి ని కూనవరం మండలం కూటూరు గ్రామపంచాయతీకి నియమించారు. వీరు త్వరలోనే ఆయా పంచాయతీలలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పదోన్నతులు పొందిన కార్యదర్శులను ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్,ఎంపిడిఓ కె రమేష్,ఎవొ సుబ్బారావు, ఇవోపిఆర్డి రాంప్రసాద్,సీనియర్ అసిస్టెంట్ దాన్ తదితరులు అభినందించారు.

# ఇంచార్జ్ డీఎస్వో భాస్కర్ రెడ్డి ని కలిసిన డిసిపిసి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు



రాజమహేంద్రవరం పలనాడు జ్యోతి: మార్చ్:20,, బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు ఇంచార్జ్ డీఎస్వో ఎస్ భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారుల రక్షణ చట్టం పై చేపడుతున్న అవగాహనా కార్యక్రమాలు, సమస్యల పరిష్కారం తదితర అంశాలను ఆయనకు వివరించారు. జిల్లాలో పెట్రోలు బంకుల్లో వినియోగదారుల సేవలు అందుబాటులో లేవని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని చర్యలు చేపట్టాలని కోరారు. క్రొత్త రేషన్ కార్డులు జారీ త్వరితగీతిన చేపట్టాలని కోరారు. ఇంచార్జ్ డీఎస్వో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ తో చర్చించి చర్యలు చేపడతామన్నారు.అనంతరం మొక్కను అందించి అభినందించారు.

# సిఇసి, ఇసిల నియామక చట్టం పిటిషన్లపై ఏప్రిల్లో విచారణ

న్యూఢిల్లీ : పలనాడు జ్యోతి: మార్చ్:20,నూతన సిఇసి, ఇసిల నియమాక చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్పై ఏప్రిల్ 16న సుదీర్ఘ విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మౌఖిక సూచన మేరకు ఈ పిటిషన్ను ఏప్రిల్ మధ్య నాటికి జాబితా చేస్తున్నట్లు జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. సిఇసి, ఇసిల నియామకంలో కేంద్రానికి కీలక పాత్ర కల్పించేలా రూపొందించిన చట్టాన్ని సవాలు చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) ఈ పిటిషన్ను దాఖలు చేసింది. ఈ కేసు ప్రజాస్వామ్య మూలాల్లోకి వెళుతుందని పిటిషనర్లు వాదించారు. ఈ కేసు తొలుత మార్చి 19న బెంచ్కు జాబితా చేసినప్పటికీ.. రోజువారీ విచారణలో చివరన ఉండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. మార్చి 19న విచారణకు వచ్చే అవకాశం లేనందున తదుపరి విచారణ తేదీని వెల్లడించాల్సిందిగా ప్రశాంత్ భూషణ్ కోర్టును కోరారు. ఫిబ్రవరిలో కూడా ఇదే విధంగా ఈ కేసు విచారణ వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో తాను రాజ్యాంగ ధర్మాసనం ముందు మరో కేసు విచారణకు హాజరవుతున్నానని ఆ సమయంలో కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. 2023 నాటి ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు మరియు పదవీకాలం) చట్టం ప్రకారం నూతన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ చట్టం అమలుపై స్టే విధించాలన్న పిటిషన్ను గతంలో సుప్రీంకోర్టు తిరస్కరించింది.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శుక్రవారం.21.03.2025

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు

## తల్లిదండ్రులకు కష్టాలు : కందుల పరమేశ్వర రావు



విజయవాడ పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20 విద్యార్థులను పరీక్షలకు తీసుకువచ్చిన తల్లిదండ్రులు, ముఖ్యంగా వృద్ధులు మండుటెండలో ఉదయం నుంచి పరీక్ష కేంద్రాల వద్ద నిడబడటానికి నీడ లేక కూచోవడనికి బెంచీలు గానీ కుర్చీలు గాని లేవు కనీసం తాగుతానికి మంచినీరు కూడా లేవు అని విజయవాడ మున్సిపల్ కమిషనర్ కి కందుల పరమేశ్వర రావు వివరంగా తెలిపారు పరిక్ష కేంద్రాల దగ్గర తాత్కాలిక షెడ్ కూర్చోవటానికి కుర్చీలు మరియు తాగునీరు తక్షణమే ఇవన్నీ ఏర్పాటు చేయాలని పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన కందుల పరమేశ్వర రావు మున్సిపల్‌కమిషనర్ ని కోరడం జరిగింది విజయవాడమున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇవన్నీ తక్షణమే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు సోమ మరియు బుధవారం స్వయంగా పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అయినా అట్లూరి శ్రీదేవి పరిక్ష కేంద్రం అయిన స్కూల్స్ దగ్గరకు వెళ్లి అక్కడ ఇబ్బంది పడుతున్న తల్లిదండ్రులకు మంచినీరు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు ట్రస్ట్ సభ్యులైన దేగర రామారావు మరియు మెట్టపల్లి తులసి విద్యార్థులకు కూడా పరీక్షలు ఉన్నంతవరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్ని సంస్థలకు తెలియజేసి తమ వంతు సహాయ సహకారాలు విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అందజేస్తామని ట్రస్ట్ కార్యదర్శి ఐన మెట్టపల్లి అయ్యప్ప

# నేటి నుంచి ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నాం. ఎస్ఆర్ పి .రాజు




మాచవరం పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20 మాసవరం మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు స్టేట్ రిసోర్స్ పర్సన్ జీవిఎస్ రాజు అన్నారు. బుధవారం మాచవరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్ హౌసింగ్ ఆర్డబ్ల్యూఎస్ ఎన్ఆర్జిఎన్ మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఆర్పి రాజు మాట్లాడుతూ ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు మాచవరం మండలంలో నాలుగు కోట్ల 75 లక్షల 52 వేల 94 రూపాయలకు సంబంధించిన ఉపాధి హామీ పనులకు సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నామన్నారు ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ఆ గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులు సక్రమంగా జరిగాయా లేవా అని ప్రజల ద్వారా తెలుసుకొని నిర్ధారిస్తామన్నారు ఎటువంటి అవకతవకలు జరిగిన వెంటనే గ్రామ సభలోని రిసోర్స్ పర్సన్ లకు తెలియజేశారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంగళరావు ఉపాధి హామీ ఎపిఓ వెంకటేశ్వర్లు పిఆర్ఏఈ నాగేశ్వరరావు ఆర్డబ్ల్యూ ఎస్ సురేష్ బాబు హౌసింగ్ ఏఈ రామకృష్ణ సూపర్నెంట్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు గ్రామ సభలోని రిసోర్స్ పర్సన్ లకు తెలియజేశారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంగళరావు ఉపాధి హామీ ఎపిఓ వెంకటేశ్వర్లు పిఆర్ఏఈ నాగేశ్వరరావు ఆర్డబ్ల్యూ ఎస్ ఏ ఈ సురేష్ బాబు హౌసింగ్ ఏఈ రామకృష్ణ సూపర్నెంట్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు


# పొలం పిలుస్తుంది...




పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20బెల్లంకొండ బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామములో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమం లో కంది పంట అమ్మదలసిన రైతులు రైతు సేవా కేంద్రంలో కందులు అమ్మకం కొరకు నమోదు చేసుకోవాలని, తేమశాతం పరీక్ష చేయించుకొని నాన్యత ప్రమాణాలు పాటించి కనీస మద్దతు ధర క్వింటల్ కి రూ 7550/-చొప్పున పొందవచ్చు అని తెలిపినారు . మరియు వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు కూడా రైతు విశిష్ట సంఖ్య కొరకు వారి ఆధార్, 1బి, ఆధార్ లింక్ అయిన మొబైల్ తో రైతు సేవాకేంద్ర సిబ్బందిని సంప్రదించ వలసిందిగా తెలిపినారు.

రైతు విశిష్ట సంఖ్య భవిష్యత్ లో రైతు సంక్షేమ పథకాలు పొందుటకు ముఖ్యం కానున్నట్లు తెలిపినారు.. వ్యవసాయ అధికారి, ఈ కార్యక్రమంలో బహుళ ప్రయోజన విస్తరణ అధికారి జి ఎస్ కె రహంతుల్లా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. బెల్లంకొండ (19/03/2025)

# సంఘం డైరీ సహకారంతో పశు వైద్య శిబిరం...








బెల్లంకొండ పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20 బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామంలో బాణావతు అంజలి బాయి సంగం డెయిరీ వెండారు పాయింట్ నందు సంగం డెయిరీ వారు 40 గేదలు 10 ఆవులు 40 మేకలకు పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయుడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆ సెంటరు అధ్యక్షులు అంజలి బాయి టెస్టరు దీపాల కోటేశ్వరావు ఆ గ్రామ సర్పంచి శ్రీను నాయక్ మాజీ సర్పంచ్ శ్రీరామూర్తి మరియు సంగం డెయిరీ సీనియర్ పశు వైద్యులు కె ప్రసాద్ గంగిరెడ్డిపాలెం వెటర్నరీ డాక్టర్ ఎస్.కె కరీం మరియు ఎమ్మెల్ యశ్వత డి ఆనంద్ బాబు ఎం ఎల్ రామ్ సంగం డెయిరీ గంగిరెడ్డిపాలెం ఎన్సిసి ఇన్చార్జి కెశ్రీనివాస్ సూపర్వైజర్ కె సుధీర్ బాబు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే కాశినాయన ఆశయం దాతల సహకారం మరువలేనిది

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి ..



గిద్దలూరు పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20 ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని నరవ రోడ్డు కాశిరెడ్డి కుంట నందు వెలసి ఉన్న శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆలయమునందు ప్రతి బుధవారం భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ బుధవారం గిద్దలూరు మండలం తంబళ్లపల్లి కి చెందిన మాజీ సర్పంచ్ వైజా క్రిష్ణారెడ్డి, రమణమ్మ దంపతులు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు భోజనానికి 6,500 శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన సేవాశ్రమ అన్న వితరణ తాత్కాలిక కమిటీకి అందించారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు. కాశినాయన తిరుగుతున్న సమయంలో పేదలకు ఆకలి తీర్చాలనే ఆశయం కాశినాయనదని గిద్దలూరు లో ఎక్కువ తిరిగేవారని కమిటీ వారు తెలిపారు అలాగే ఇప్పుడు కాశినాయన దేవాలయంలో దాతల సహకారంతో ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు మాజీ సర్పంచ్ వైజా క్రిష్ణారెడ్డి, రమణమ్మ దంపతులకు కమిటి వారు ధన్యవాదములు తెలిపారు దాతలు సహకరించాలని బి యస్ నారాయణరెడ్డి కోరారు. అన్నార్థులు మాట్లాడుతూ సామాన్యమైన ప్రజలం మేము మా కోసం ఆకలి తీర్చడానికి ముందుకొచ్చిన అన్నదాతలకు కాశీనాయన దగ్గర భోజనం ఏర్పాటు చేస్తున్న కమిటీ వారికి సేవ చేయడానికి వచ్చిన మహిళలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్లాస్టిక్ రహితంగా భోజనం ఏర్పాటు చేస్తున్నామని కమిటి వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పంట శివ మల్లారెడ్డి కె అంకయ్య, హెల్త్ అధికారి దుగ్గా రాజశేఖర్ రెడ్డి విశ్రాంత లెక్చరర్ వీరారెడ్డి కాంట్రాక్టర్ శివ రంగారెడ్డి, తిరుమల టింబర్ డిపో యజమాని షేక్ షబ్బీర్, గాయత్రి మాత భక్తురాలు వంగల లక్ష్మీ ప్రసూన అమ్మయ్య కాశి నాయన భక్తులు రామకృష్ణ భక్తులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు పాల్గొన్నారు

# శాశ్వత స్మశానం కు స్థలం కేటాయింపు :- సర్పంచ్ పుష్పలత- శివరామ్, పంగులూరి. పుల్లయ్య...



కారంపూడి పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు గంగానపల్లి. పుష్పలత – శివరామ్ , టిడిపి నేత పంగులూరి.పుల్లయ్య ఆధ్వర్యంలో టిడిపి నేతలు, పంచాయతీ సెక్రెటరీ చేతుల మీదుగా పలు కులాలకు బుధవారం సాయంత్రం స్థలమును కేటాయించారు. కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి పలు కులాలకు శాశ్వత స్మశానం కి స్థలం లేక అంత్యక్రియలు చేసేందుకు ఎంతోమంది ఇబ్బంది పడ్డ రోజులు ఎన్నో ఉన్నాయి. శాశ్వత స్మశాన స్థలం కోసం 30 సెంట్లు భూమిని పలు కులాల సమక్షంలో పంచాయతీ కార్యాలయంలో తీర్మానం చేశారు. ఎరుకల కులానికి వారికి 10 సెంట్లు , బుడబుక్కల కులానికి కి చెందిన వారికి 8 సెంట్లు, మాల కులాని వారికి 8 సెంట్లు, కుమ్మరి కులాలకు చెందిన వారికి 2 సెంట్లు, కంసాలి వారికి 2 సెంట్లు స్థలమును అంత్యక్రియలకు వాడుకునేందుకు స్థలాన్ని కేటాయించారు. దీంతో పలు కులాల వారు శాశ్వత స్మశానం కు స్థలం కేటాయింపుకు సహకరించిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదవ తరగతి హిందీ పరీక్షకు 11 మంది గైర్హాజరు. ఎంఈఓ శ్రీధర్

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



మాచవరం పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20 మాచవరం మండలంలో బుధవారం నిర్వహించిన హిందీ పరీక్షకు 11 మంది గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తెలిపారు జిల్లా పరిషత్ హై స్కూల్ పరీక్ష కేంద్రంలో245 మంది విద్యార్థులకు గాను 235 విద్యార్థులు హాజరై 10 మంది గైర్హాజరయ్యారున్నారు. జీకే పబ్లిక్ హై స్కూల్లో231 మంది విద్యార్థులకు గాను 230 మంది విద్యార్థులు హాజరై ఒకరు గైర్హాజరయ్యారు అన్నారు మొత్తం 98% హాజరు నమోదయిందన్నారు. అలాగే మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటుచేసిన వసతి సౌకర్యాలపై ఆయన అడిగితెలుసుకున్నారు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు ఆయా పరీక్ష కేంద్రాల వద్ద మాచవరం ఎస్సై ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు అలాగే విద్యార్థులకు ఎండ తీవ్రత లేకుండా త్రాగునీటి సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచారు అలాగే పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో వారు ప్రత్యేకంగా విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు

# మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వెలగం గణేష్ పుట్టినరోజు వేడుకలు.




పొన్నూరు పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20 గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని రాంబాబు మెస్ అధినేత వెలగం గణేష్ పుట్టినరోజు సందర్భంగా బ్రాహ్మణ కోడూరు చైల్డ్ హెూమ్ లో జన్మదిన వేడుకలు ఘనంగా చేయడం జరిగింది అనంతరం పిల్లలకు దుప్పట్లు పెన్నులు చాక్లెట్లు బిస్కెట్లు అరటిపండు కేక్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ గణేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంత మంచి కార్యక్రమాన్ని మా సంస్థ చేయటం చాలా ఆనందంగా ఉంది అన్నారు ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలీస్ శెట్టి విజయ్ కుమార్ సంస్థ వాలంటరీ కృష్ణవేణి చైల్డ్ హూమ్ నిర్వాహకులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు అన్నదానం రక్తదానం చేయాలి అనుకున్న వాళ్లు సంప్రదించండి 8333089722

# వివేకానంద పబ్లిక్ స్కూల్లో మార్చి 23 న మెగా జాబ్ మేళా



పిడుగురాళ్ల,పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20 : పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఈనెల 23వ తేదీన గురజాల నియోజకవర్గం స్థాయిలో మెగా జాబ్ మేళా ను నిర్వహించనున్నట్లు అర్వత్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ యలగాల కృష్ణంరాజు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన పిడుగురాళ్ల పట్టణంలోని టీఎస్ రెడ్డి కళాశాల నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ, గురజాల నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో అర్వత్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన ఆదివారం పిడుగురాళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న వివేకానంద పబ్లిక్ స్కూల్ నందు ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కృష్ణంరాజు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 10 నుంచి 15 కార్పొరేట్ కంపెనీలు పాల్గొంటారని తెలిపారు. ఈ జాబ్ మేళా గురజాల నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టి ఎస్ రెడ్డి కళాశాల డైరెక్టర్ తియ్యగుర యలమందారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత తమ విద్యార్థులతో పాటు, పూర్వ విద్యార్థులకు కూడా ఈ జాబ్ మేళా ఎంతగానో ఉపయోగపడుతుందని యలమంద రెడ్డి అన్నారు. జాబ్ మేళా గురించి పూర్తి సమాచారం కావలసినవారు 7075236238 అనే తన నెంబర్ కు ఫోన్ చేయవలసిందిగా కృష్ణంరాజు కోరారు.

# మాచవరం మొర్జంపాడు సచివాలయాల్లో చిన్నారులకు ఆధార్ క్యాంపులు





మాచవరం పలనాడు జ్యోతి: ప్రతినిధి మార్చి 20 మాచవరం మండలంలోని మొర్జంపాడు మాచవరం సచివాలయాల్లో చిన్నారులకు ఉచిత ఆధార్ క్యాంప్ ను ఏర్పాటు చేశామని ఎంపీడీవో వెంగళరావు బుధవారం తెలిపారు చిన్నారులకు ఆధార్ నమోదు తో పాటు బయోమెట్రిక్ కూడా తీసుకుంటున్నామన్నారు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు అన్ని గ్రామాల ప్రజలు తమ చిన్నారులకు కొత్త ఆధార్ కార్డు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు మొర్జంపాడు డిజిటల్ అసిస్టెంట్ మాచవరం డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మి ఆధ్వర్యంలో ఈ ఆధార్ నవోదు ప్రక్రియ కొనసాగిస్తున్నామన్నారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు ఈ ఆధార్ నమోదు ప్రక్రియ నాలుగు రోజులపాటు కొనసాగుతుందన్నారు

# సంపాదకీయం

## విజ్ఞానశాస్త్ర విజయం

అనుకోని పరిస్థితుల్లో అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీత విలియమ్స్‌తో పాటు, ఆమె సహచర వ్యోమగామి బుచ్ విల్మోర్ క్షేమంగా భూమికి తిరిగిరావడం విజ్ఞానశాస్త్రం సాధించిన మరో విజయం! కేవలం ఎనిమిది రోజుల పరిశోధనల కోసం గత ఏడాది జూన్ ఐదున అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు వెళ్లిన సునీత, విల్మోర్‌లు అనూహ్యంగా 286 రోజుల పాటు అక్కడే ఉండాల్సి వచ్చింది. సొంత ఊరికి, అయిన వారికి ఆ మాట కొస్తే భూగోళానికే దూరంగా ఇంత సుదర్ఘకాలం ఉండటమంటే మామూలు విషయం కాదు! నాలుగైదు రోజులు ఇంటికి దూరంగా గడపడమంటేనే మనలో చాలా మంది విలవిలలాడిపోతారు. అటువంటిది, ఎప్పుడు తిరిగివస్తారో, అసలు తిరిగి వస్తారో రారో తెలియని స్థితి! ఈ సందిగ్ధత, గందరగోళం మనకే కాదు, భూమికి సుదూరంగా ఎక్కడో అంతరిక్ష కేంద్రంలో ఉన్న సునీత, విల్మోర్‌లకు కూడా తెలుసు! కానీ, వారు ఏ నాడూ తమ మనోధైర్యాన్ని కోల్పోలేదు. అంతరిక్షంలో ఉండిపోయిన ఈ తొమ్మిది నెలల ఈ కాలంలో దిగులుతో కూర్చుండి పోలేదు. భావి తరాలకు ఉపయోగపడే ఎన్నో ప్రయోగాలను నిర్వహించారు. సునీత 900 గంటల పాటు అంతరిక్షంలో శాస్త్రీయ పరిశోధనలు చేశారు. ఈ క్రమంలో 62 గంటలకు పైగా స్పేస్ వాక్ చేసి ఆ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు. తమను తిరిగి తీసుకురావడానికి భూమిమీద ఉన్న సహచరులు చేస్తున్న ప్రయత్నాల పట్ల, విజ్ఞానశాస్త్రం పట్ల వారికున్న తిరుగులేని నమ్మకమే దీనికి కారణం.

నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం 2024 జూన్ ఏడాది 13,14 తేదీల్లో వారు భూమికి తిరుగు ప్రయాణం కట్టాల్సి ఉంది. అయితే, వీరిని అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లిన వ్యోమనౌక 'స్టార్ లైనర్'లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారిని అదే వాహనంలో వెనక్కి తీసుకురావడం ప్రమాదకరమని నాసా భావించింది. అప్పటి నుండి ఎన్నో అవాంతరాలు! అంతా సిద్ధమైంది, ఈ సారి రావడం ఖాయమని అనుకునేలోగా మరో కొత్త సమస్య! దీంతో ఎప్పటికప్పుడు వారి తిరుగు ప్రయాణం వాయిదా పడేది! ఈ అవాంతరాలన్నీ దాటుకుని ఎట్టకేలకు బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు అమెరికాలోని సముద్ర జలాల్లో వారు క్షేమంగా దిగడంతో ప్రపంచమంతా హర్షాతిరేకాలు వ్యక్తమైనాయి. అంతరిక్ష కేంద్రానికి అనుసంధానమైన డ్రాగన్ వ్యోమనౌకలో వారు కూర్చున్న నిమిషం నుండి భూమి మీదకు క్షేమంగా చేరుకున్న చివరి క్షణం వరకు ప్రతి అంశాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజానీకం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించగలగడం అపూర్వం! భూ వాతావరణంలోకి వ్యోమనౌక ప్రవేశించిన సమయంలో ఉత్పన్నమైన 1,650 డిగ్రీల ఉష్ణోగ్రత, ఫ్లాస్మా పేరుకుపోవడం, కొద్దిసేపు కమ్యూనికేషన్ వ్యవస్థ స్థంభించిపోవడం, కొన్ని నిమిషాల పాటు ఏం జరుగుతుందో అర్థంకాని ఉత్కంఠ, వీటన్నింటిని ఛేదిస్తూ రేడియోలో వినిపించిన కమాండర్ నిక్‌హేగ్ గొంతు, దీంతో కమాండ్ సెంటర్‌లో నెలకొన్న ఆనందం, చివరకు వ్యోమగాములు క్షేమంగా భూమికి చేరడాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలను వీక్షించేలా చేయగలిగింది మాయలు, మంత్రాలు కాదు! కేవలం విజ్ఞానశాస్త్రం మాత్రమే! దానిని మరింత ముందుకు తీసుకెళ్లి భావితరాలకు అందించే క్రమంలో ఎదురైన ఆటంకాన్ని సునీత, విల్మోర్‌లు ఇతర శాస్త్రవేత్తల సహకారంతో సమర్థంగా ఎదుర్కున్న తీరుకు జేజేలు!

భూమి గుండ్రంగా ఉందన్న వాస్తవాన్ని చెప్పినందుకు గెలీలియో అనుభవించిన శిక్ష, వ్యాధుల నివారణ పరిశోధనల్లో భాగంగా తన శరీరాన్నే ప్రయోగశాలగా మార్చిన లూయిపాశ్చర్ తెగువ నుండి, నిన్న మొన్నటి కరోనా సంక్షోభ నివారణ పోరు వరకు మానవాళి పురోగమనంలో సమిధలుగా మారిన విజ్ఞానశాస్త్ర యోధులను ఎందరిని చెప్పగలం! సుదర్ఘ ప్రయాణంలో మానవాళి అధిగమించిన మైలు రాళ్లను ఎన్నిని లెక్కపెట్టగలం! అనంతమైన విశ్వాంతరాళపు నిగూఢ రహస్యాలను తెలుసుకోవాలన్న ఆకాంక్ష అనాదిగా ఉన్నదే. శాస్త్ర విజ్ఞానం మాత్రమే అందుకు దారి చూపగలుగుతుంది. విజ్ఞాన తృష్ణ మెండుగా ఉన్న వారు మాత్రమే ముందుకొచ్చి ఎన్ని వైఫల్యాలు ఎదురైనా లెక్క చేయకుండా తమ అన్వేషణ కొనసాగిస్తారు. అందుకే. వారు ఆధునిక సమాజపు వైతాళికులు.

సమాజాన్ని ముందుకు నడిపించింది అని చెప్పగల మూఢ విశ్వాసం ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. కానీ మన కళ్ల ముందు విజ్ఞానశాస్త్రం సాధించిన విజయాలను కూడా మూఢ విశ్వాసాలతో ముడిపెట్టడం ఆందోళనకరం! మానవాళి మూఢత్వం వైపు, అంధకారం వైపు మళ్లించే ఆ తరహా కుట్రలు, కుయుక్తుల పట్ల అప్రమత్తంగా ఉండటం ప్రతి ఒక్కరి కర్తవ్యం.

## దగదర్తి రహదారిపై రేషన్ బియ్యం లారీని పట్టుకున్న తహసిల్దార్ కృష్ణ







కావలి పలనాడు జ్యోతి : నెల్లూరు జిల్లా దగదర్తి మండలం జాతీయ రహదారిపై రేషన్ బియ్యం లారీని దగదర్తి రెవెన్యూ అధికారులు పట్టుకొని రెవెన్యూ పోలీసులకు అప్పగించారు లారీలో 520 రేషన్ బ్యాగులు ఉన్నట్టు గుర్తించినట్లు తహసిల్దార్ కృష్ణ తెలిపారు ఈ రేషన్ బియ్యం గుడ్లూరు మండలం పెద్ద పవని గ్రామం నుంచి చెన్నైలోనే రె డ్ హిల్స్ కు వెళ్తున్నట్లు డ్రైవర్ తెలియజేశారని తెలిపారు మార్కెట్ రేటు ప్రకారం ఈ రైస్ విలువ 13 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

చల్లపల్లి :పలనాడు జ్యోతి జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రతి ఒక్కరూ పాటించాలి అని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి కోరారు. గురువారం చల్లపల్లి ఇస్లాం నగర్, పరిసర కాలనీల్లో చెత్త సేకరణ ప్రక్రియను సర్పంచ్ కృష్ణకుమారి, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తలను ఎట్టి పరిస్థితిలో కలపకుండా వేర్వేరుగానే ఉంచాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో రెండు డస్ట్ బిన్స్ ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇళ్ల వద్ద చెత్త డబ్బాల్లో చెత్తను తడి చెత్త పొడి చెత్తగా విభజించటంపై నివాసితులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ సూర్య ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.




## విశేషాల నెలవు... హజ్



ఇస్లాం ధర్మానికి అయిదు మూల స్తంభాలు ఉన్నాయి. వాటిలో హజ్ యాత్ర ఒకటి. పవిత్రమైన మక్కా నగరానికి ముస్లింలు చేసే యాత్రను 'హజ్' అంటారు. ముస్లింలలో ప్రతి ఒక్కరూ తమ జీవితకాలంలో ఒకసారైనా ఈ యాత్ర చేయాలన్నది నిర్దేశం. ఈ యాత్రలో చూడాల్సిన వివిధ ప్రదేశాలు, పాటించాల్సిన పలు నియమాలు ఉన్నాయి. వీటిలో ప్రధానమైనది కాబా సందర్శన.

'కాబా' అంటే 'చతురస్రాకార గృహం' అని అర్థం. దీన్ని 'బైతుల్ అతీఖ్' అని కూడా అంటారు. 'అత్యంత గౌరవప్రదమైన, అత్యంత ప్రాచీనమైన, స్వతంత్రమైన గృహం' అని ఆ మాటలకు అర్థం. కాబా గృహం... హజ్, ఉమ్రా యాత్రలకు కేంద్రబిందువు. ముస్లింలు నమాజ్ (ప్రార్థన) కాబా దిశలోనే. దీన్ని 'ఖిబ్లా' అంటారు. పవిత్ర గ్రంథాల ప్రకారం... ఈ మసీదును అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం... మొట్టమొదట దేవదూతలు నిర్మించారు. ఆ తరువాత తొలి మానవ ప్రవక్త ఆదమ్ అలైహిస్సలాం, అనంతరం ప్రవక్త ఇబ్రహీం, ఇస్మాయిల్ అలైహిస్సలామ్ నిర్మాణాలు చేపట్టారు. ప్రపంచంలోనే అతి పెద్ద మసీద్ అయిన కాబా... సౌదీ అరేబియా దేశంలోని మక్కా నగరంలో ఉంది. దీని ప్రస్తుత వైశాల్యం 3,56.800 చదరపు మీటర్లు. కాబా విస్తరణ పనులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. హజ్ సమయంలో దీని లోపల, వెలుపల దాదాపు డెబ్బై లక్షలమంది నమాజ్ చేసే సౌకర్యం ఉంది.

హజ్రుల్ అస్వద్...'హజ్రుల్' అంటే రాయి. 'అస్వద్' అంటే నల్లనిది. 'హజ్రుల్ అస్వద్' అంటే 'నల్లనిరాయి' అని అర్థం. ఇది కాబా గృహం దక్షిణం–తూర్పుల మధ్య భాగంలోని గోడలోకి అమర్చి ఉంది. హజ్, ఉమ్రా చేసేవారు... కాబా గృహం చుట్టూ ప్రదక్షిణ చేసేటప్పుడు ఈ రాతిని ముద్దు పెట్టుకుంటారు. లేదా దాన్నివైపు చేతిని ఎత్తుతారు. కాబా గృహ ప్రదక్షిణం... హజ్రె అస్వద్ నుంచి ప్రారంభమవుతుంది.

జమ్ జమ్ బావి...జమ్ జమ్ బావి లోతు 66 అడుగులు లేదా 20 మీటర్లు ఉంటుంది. దీనిలోని నీటి ఊట నాలుగు వేల ఏళ్ళ నుంచి ఎన్నడూ ఎండిపోలేదనీ, నీటి రుచి మారలేదనీ చెబుతారు. ఈ నీటిలో కాల్షియం, మెగ్నీషియం, లవణాలు, సహజమైన ఫ్లోరైడ్లు ఉన్నాయనీ, దీనికి రోగ క్రిమి నాశక లక్షణాలు, ఓషధీ గుణాలు ఉన్నాయనీ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.సఫా, మార్వా కొండలు, ఫిరా గుహ

ఈ రెండు కొండలు మక్కాలోని మస్జిద్ హరామ్‌లో ఉన్నాయి. ఇస్మాయిల్ అలైహిస్సలామ్ ఆకలితో ఏడుస్తూ ఉండగా... ఆయన తల్లి హాజిరా నీటి కోసం ఈ కొండల మధ్య పరుగు తీశారు. ఆ పరుగును 'సయీ' అంటారు. 'సయీ' అంటే అన్వేషించడం. హజ్, ఉమ్రాల సందర్భంగా ఈ కొండల మధ్య ఏడు సార్లు నడవడం విధి. ఈ కొండలు కాబాకు వంద మీటర్ల దూరంలో ఉన్నాయి. మక్కా నుంచి మీనా ప్రాంతానికి వెళ్ళే దారిలో ఫిరా గుహ ఉంది ఇక్కడే పవిత్ర ఖుర్ఆన్ అవతరణ ప్రక్రియ ప్రారంభమయింది. మదీనా... మస్జిదే నబవీ

కాబాలో వీడ్కోలు ప్రదక్షిణ చేసిన తరువాత... మదీనాకు వెళ్ళాలి. మక్కా నగరానికి ఉత్తరంగా... దాదాపు 450 కిలోమీటర్ల దూరంలో ఉండే మదీనా... హిజాజ్ క్షేత్రంలో అంతర్భాగం. జనాభాపరంగా సౌదీ అరేబియాలో మూడో అతి పెద్ద నగరం. మక్కా తరువాత... ముస్లిం జగత్తుకు అత్యంత ప్రియమైన, శుభకరమైన నగరం. అల్లాహ్ అంతిమ సందేశాన్ని వ్యాప్తి చేసిన విశ్వ కారుణ్య మూర్తి మహమ్మద్ ముస్తాఫా నడయాడిన చోటిది. అలాగే ప్రవక్తగా తన కర్తవ్యాన్ని నెరవేర్చిన మహమ్మద్ శాశ్వతంగా విశ్రమిస్తున్న పవిత్ర స్థలం. కాగా మదీనా నగరం మధ్య ఎర్రని రాళ్ళతో కట్టిన మస్జిదే నబవీలో ఏకకాలంలో లక్షలాదిమంది నమాజ్ చేయవచ్చు. గుంబదె ఖ్రజా (పచ్చని గుమ్మటం...)హిజ్రీ శకం పదకొండో సంవత్సరం... రబీవుల్ అవ్వల్ మాసం... పన్నెండో రోజు... సోమవారం నాడు... మహా ప్రవక్త మహమ్మద్ తన సతీమణి హజ్రత్ అయిషా కుటీరంలో పరమపదించారు. ఆ స్థలంలోనే ఆయన పార్థివ శరీరాన్ని ఖననం చేశారు. అది మస్జిద్ ఆవరణలోనే ఉంది. మస్జిద్ నవబీ పక్కనే జన్నతుల్ బఖీ (శ్మశానవాటిక) ఉంది. అందులో ఎందరో మహాపురుషుల సమాధులు ఉన్నాయి. మదీనాలో ఇంకా ఎన్నో ప్రసిద్ధి చెందిన మసీదులు ఉన్నాయి. ఈ నగరంలోని ఖుర్ఆన్ ప్రింటింగ్ కాంప్లెక్స్‌లో... ప్రపంచంలోని యాభైకి పైగా భాషల్లో ఖుర్ఆన్ అనువాదాలు ముద్రితమై... ఉచితంగా పంపిణీ అవుతున్నాయి.ఫ మహమ్మద్ వహీదుద్దీన్

కిస్వాహ్...కాబా గృహాన్ని బూడిద–నీలం రంగు రాళ్ళతో కట్టారు. దీనికి తూర్పువైపున హిజ్రె అస్వద్ (నల్లరాయి) ఏర్పాటు చేసి ఉంది. దక్షిణంలో రుక్నె యమానీ (యమానీ కార్నర్) ఉన్నాయి. దీని గోడలు నాలుగూ తెరతో కప్పి ఉంటాయి. ఆ తెరను 'కిస్వాహ్' అంటారు. ఏడాదికి ఒకసారి... హజ్ సమయంలో ఈ వస్త్రాన్ని మారుస్తారు. ఈ నల్లని వస్త్రం మీద... అంతిమ పవిత్ర గ్రంథమైన దివ్య ఖుర్ఆన్‌లోని ప్రవచనాలను ఎంబ్రాయిడరీ చేస్తారు. సుమారు 47 అడుగుల ఎత్తు, 137 అడుగుల వెడల్పు ఉండే కిస్వాహకు శతాబ్దాల చరిత్ర ఉంది. ఈ వస్త్రం తయారీకి ప్రస్తుతం సుమారు రూ. 30 కోట్లు ఖర్చువుతోంది.




## ఇమ్యూనిటీ... ఇలా!



కరోనా వైరస్ నుంచి రక్షణ పొందాలంటే వ్యాధినిరోధకశక్తిని మెరుగ్గా ఉంచుకోవాలి అనే విషయం అందరికీ తెలిసిందే! ఆరోగ్యానికి రక్షణ కవచంగా పని చేసే వ్యాధినిరోధకశక్తిని బలపరుచుకోవడానికి ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడంతో పాటు, కొన్ని ఆరోగ్య సూత్రాలు కచ్చితంగా పాటించాలి! ఒత్తిడితో జీర్ణవ్యవస్థలో లోపాలు, హృద్రోగాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. అంతటి తీవ్ర రుగ్మతలకు పరోక్షంగా కారణమయ్యే ఒత్తిడి, వ్యాధినిరోధకశక్తిని కుంటుపరిచి, తేలికగా వ్యాధులకు గురి చేయదు అనుకోవడంలో అర్థం లేదు. అయితే ఒత్తిడి ఎంతో కొంత ఉండడం సామర్థ్య నిరూపణకు అవసరమే! అయితే ఆ ఒత్తిడి తీవ్రత, కొనసాగే కాలాలను బట్టి, దాని ప్రభావం వ్యాధినిరోధకశక్తి మీద ప్రభావం చూపిస్తుంది. అలాగే ఒత్తిడి అందరిలోనూ ఒకేలా, సమానంగా ఉండకపోవచ్చు. ఒత్తిడికి లోను చేసే విషయాల్లో కూడా వ్యక్తుల మధ్య తేడాలు ఉండవచ్చు. కాబట్టి జీవన నాణ్యతను దెబ్బతీసేలా ఉంటే, ఆ ఒత్తిడి కచ్చితంగా వ్యాధి నిరోధకశక్తిని కుంటుపరుస్తుంది అని గ్రహించాలి. కాబట్టి అలాంటి ఒత్తిడికి దూరంగా ఉండే ప్రయత్నం చేయాలి. ఆరోగ్య సూత్రాలు!పళ్ల, కూరగాయలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి.క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి.సరిపడా నిద్ర తప్పనిసరి.ఒత్తిడిని తగ్గించుకోవాలి.శరీర శుభ్రత పాటించాలి.

## ఇమ్యూనిటి పెంచే అల్లం



మనకు అందుబాటులో ఉండే అద్భుతమైన న్యాచురల్ రెమిడీ అల్లం. మనదేశంలో దొరికే ట్రెడిషనల్ మెడిసిన్ ఇదే. ఇది పసుపు జాతికి చెందినది. అప్పుడే మట్టిలోంచి తీసిన అల్లం దుంపలో 79 శాతం నీళ్లు, 18శాతం కార్బొహైడ్రేట్స్ ఉంటాయి. దగ్గు, జలుబు ఉన్నప్పుడు అల్లం టీ తాగుతుంటారు. అప్పుడు చక్కని ఉపశమనం కలుగుతుంది. రక్తంలోని చక్కెర శాతాన్ని అల్లం తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించే గుణం దీనికి ఉంది. దీనివల్ల గుండెసమస్యలు రావు. మినరల్స్, బి3,బి6, సి-విటమిన్, పాస్ఫరస్, జింక్, పొటాషియం, ఐరన్.. ఇలా 400కి పైగా ఉపయోగకరమైన కాంపౌండ్స్ అల్లంలో ఉంటాయి. ముఖ్యంగా శరీరంలోని కండరాల నొప్పిని అల్లం తగ్గిస్తుంది. కీళ్లనొప్పుల సమస్యను తగ్గించటానికి ఇది ఉపయోగపడుతుంది నోటిలో ఉండే బ్యాక్టీరియా, వైరసలను తరిమికొట్టే శక్తి దీనికి ఉంది. ముఖ్యంగా వాంతులను నివారించే గుణం అల్లంకు ఉంది. ఈ విషయం కొన్ని పరిశోధనల్లో తేలింది. జీర్ణం సాఫీగా జరుగుతుంది. అలాగని రోజూ తీసుకుంటే మాత్రం ఇబ్బందే.. కడుపులో మంట పుడుతుంది. ఆస్తమాను కంట్రోల్ చేయగలదు. మొత్తానికి వ్యాధి నిరోధక శక్తిని అల్లం పెంచుతుంది.

## కేన్సర్ మందుల కొరత!

లాక్‌డౌన్ కారణంగా అత్యవసర మందులకూ కొరత ఏర్పడుతోంది. మరీ ముఖ్యంగా కేన్సర్ చికిత్సలో కీలకమైన కీమోథెరపీకి ఉపయోగించే మందుల దిగుమతి ఆగిపోవడంతో, ఉన్నంతలో అనుకూలమైన చికిత్సతో వ్యాధిని అదుపులో ఉంచే ప్రయత్నాలు చేస్తున్నారు వైద్యులు!

"లాక్‌డౌన్ కారణంగా కేన్సర్ చికిత్సలో ఉపయోగించే బహుళజాతి సంస్థల డ్రగ్స్, కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఓరల్ మెడిసిన్స్‌కు కొరత ఏర్పడింది. కేన్సర్ చికిత్సలో దశ, వయసు, కేన్సర్ కణాలు స్పందించే తీరు ఆధారంగా వైద్యులు చికిత్సను నిర్ణయిస్తారు. కొందరికి ఒక డ్రగ్‌కు బదులు ఇతరత్రా ప్రత్యామ్నాయ విధానాలను అనుసరించే వెసులుబాటు ఉంటుంది.

ఇందుకు వీలుగా పలు కంపెనీలు పలు రకాల మందులను తయారు చేస్తూ ఉంటాయి. అయితే ఇంకొందరికి ఇలా వీలుపడదు. మరీ ముఖ్యంగా సింగిల్ కంపెనీల్లో మాత్రమే తయారయ్యే కొన్ని మందులకు ప్రత్యామ్నాయ మందులు ఉండవు. ఉదాహరణకు రొమ్ము కేన్సర్‌కు వాడే 'పాల్‌బేస్', రక్త కేన్సర్‌కు వాడే నోవార్టిస్ కంపెనీ తయారుచేసే 'టాసిగ్నా', సి.ఎమ్.ఎల్ అనే కేన్సర్ సంబంధ నోటి మాత్రలు వాడేవారు వాటిని తప్ప ప్రత్యామ్నాయ మందులను వాడే పరిస్థితి ఉండదు. ఇలాంటి పరిస్థితిలో రోగులకు మందుల వాడకాన్ని పొడిగించే విధానాన్ని సూచిస్తున్నాం.




## చేప పులావ్



కావలసినవి : రెండు కప్పుల సన్న బియ్యం, సరిపడినంత ఉప్పు రెండు టీస్పూన్ల పంచదార, ఒక బిర్యానీ ఆకు, చిన్న ముక్క దాల్చిన చెక్క, మూడు యాలకులు, రెండు లవంగాలు, మూడు టేబుల్‌స్పూన్ల నెయ్యి, 300 గ్రాముల బోన్‌లెస్ చికెన్, నాలుగు టేబుల్‌స్పూన్ల మైదా పిండి, చేప ముక్కలు వేగించడానికి సరిపడా నూనె.

ఎలా చేయాలి

చేప ముక్కలపై ఉప్పు చ ల్లి మైదా పిండిని రుద్దాలి. ఇలా చేయడం వల్ల ముక్కలపై మైదా అతుక్కుంటుంది. నూనె వేడిచేసి చేప ముక్కలను మరీ కరకరలాడేట్టు కాకుండా బ్రౌన్ రంగు వచ్చే వరకు వేగించాలి. తరువాత నెయ్యి వేడిచేసి మసాలా దినుసులు వేసి చిటపటమనే వరకు ఉంచి బియ్యం వేసి మరో నాలుగు నిముషాలు వేగించాలి. దీనిలో పంచదార, నాలుగు కపల నీళ్లు, ఉప్పు కలపాలి. సెగను మరీ ఎక్కువ, తక్కువ కాకుండా పెట్టండి. మూతపెట్టి అన్నం ఉడికే వరకు ఉంచాలి.దీనిలో వేగించిన చేప ముక్కలను వేసి జాగ్రత్తగా కలపాలి. మళ్లీ మూతపెట్టి సెగ తగ్గించి ఏడు నిముషాల పాటు ఉడికించాలి. దీన్ని బూందీ రైతాతో తింటే బాగుంటుంది.

## ఎగ్ వెజిటబుల్ ఫ్రైడ్‌రైస్

కావ లసిన పదార్థాలు : కోడిగుడ్లు – రెండు, బియ్యం – అరకిలో, క్యారెట్ ముక్కలు – అరకప్పు, బీన్స్ ముక్కలు – అర కప్పు, పచ్చిబఠాణీలు – అరకప్పు, పచ్చిమిరపకాయలు – రెండు, సోయాసాస్ – చెంచా, టమోటాసాస్ – చెంచా, అజినోమోటో – చెంచా, ఉప్పు – తగినంత, కారం – చెంచా, మిరియాలపొడి – అరచెంచా, కొత్తిమీర తురుము – అర కప్పు, నూనె – తగినంత

తయారీ విధానం :ముందుగా అన్నం వండి పక్కన పెట్టుకోవాలి. తర్వాత బాణలిలో కొంచెం నూనె వేయాలి. నూనె వేడి అయిన తర్వాత కోడి గుడ్లు కొట్టి వేసి బాగా కలియబెట్టాలి. తర్వాత క్యారెట్, బీన్స్, బఠాణీలు, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి కొంచెం మగ్గనివ్వాలి. అందులో సోయాసాస్ వేసి బాగా కలపాలి. తర్వాత అందులో అన్నం వేసి అజనొమోటో, టమాటాసాస్, సోయాసాస్, ఉప్పు, కారం, మిరియాలపొడి వేసి బాగా కలపాలి. చివరికి సన్నగా తరిగిన కొత్తిమీర చల్లితే వేడి వేడి ఎగ్ వెజిటబుల్ బిర్యాని రెడీ.




## విశ్వ సౌభ్రాతృత్వ యాత్ర



సకల మత ధర్మాలూ దేవాది దేవుని గురించి ప్రస్తావిస్తాయి. ఆ దేవాది దేవుడు ఒక్కడే కనుక... ఆయనను చేరే మార్గం కూడా ఒక్కటే ఉంటుంది. అదే భగవత్ప్రేమ. భగవంతుడి పట్ల ప్రేమను పెంపొందించుకోవాలని సకల మతాలూ భక్తులను ప్రోత్సహిస్తాయి. తమ అనుయాయులలో అలాంటి ప్రేమ నింపగల ఏ మతమైనా ధర్మబద్ధమైన మతమే. సర్వోన్నతుడైన భగవంతుడు లేదా దేవాదిదేవుళ్ళ ఎందరో ఉండరు. ఎందుకంటే 'సర్వోన్నత' అనే పదం ఒకరిని మాత్రమే సూచిస్తుంది. ఏ మతమైనా... తాము ఆరాధించే దేవదేవుడు, ఇతర మతాలు ఆరాధించే దేవదేవుడు వేర్వేరు అనుకుంటే అది పొరపాటు. భగవంతుడు ఒక్కడే కనుక... భగవత్ప్రేమ కూడా ఒక్కటే..ఆ భగవంతుణ్ణి చేరే మార్గం కూడా ఒక్కటే. భక్తే ఆ పరమోన్నత మార్గమని సకల మతాలు బోధిస్తాయి. బాహ్యంగా..మతపరమైన ఆచారాలు భిన్నంగా కనిపించవచ్చు. కానీ వాటన్నిటి లక్ష్యం భగవంతుణ్ణి ప్రేమించడమే కాబట్టి... వాస్తవానికి అన్ని మతాలూ ఒక్కటే. భగవంతుణ్ణి, భగవద్ధామాన్ని చేరడం అనే అంతిమ గమ్యం విషయంలో..వాటి మధ్య ఎలాంటి వైరుధ్యాలు లేవు. ధర్మసూత్రాలు సాక్షాత్తూ భగవంతుడి నుంచి... ఆయన దూతలు, ప్రతినిధులు, ఆచార్యుల ద్వారా వెలువడ్డాయని ప్రపంచవ్యాప్త హరేకృష్ణ ఉద్యమ సంస్థాపకాచార్యులైన శ్రీల ప్రభుపాదులు వివరించారు. వాటిని భగవంతుడి నుంచి లేదా ఆయన ప్రామాణికమైన ప్రతినిధుల నుంచి స్వీకరించాలి. లోకంలోని వివిధ మత ధర్మాలకు కారణాలను శ్రీల ప్రభుపాదులు వివరిస్తూ... దేశ, కాల పరిస్థితులను బట్టి, వ్యక్తులను బట్టి ధర్మ సూత్రాలు వెల్లడి అవుతాయని చెప్పారు. కాలానుగుణంగా కొన్ని పరిస్థితులు మారినప్పుడు. కొన్ని ఆచారాలు, పద్ధతులు, ఆచరణాత్మకంగా కనిపించకపోవచ్చు. ఈ నేపథ్యంలో. సకల కాలాల్లో, సకల పరిస్థితుల్లో ప్రజలందరికీ ఆచరణీయమైన సనాతన ధర్మం గురించి శ్రీల ప్రభుపాదులు ప్రస్తావించారు. 'భక్తి' అనే పదానికి 'భక్తియుత సేవ' అనే నిర్వచనాన్ని ఆయన ఇచ్చారు. భక్తి అంటే సెంటిమెంట్ కాదనీ, సర్వశక్తిమంతుడైన భగవంతుడికి ప్రత్యక్షంగా ఆచరించే సేవ అనీ పేర్కొన్నారు. ఈ భక్తియుత సేవలను ప్రజలందరూఆచరించడం కోసం నవవిధ భక్తిమార్గాలు ఉన్నాయి. వాటిలో మొదటిది శ్రవణం.అంటే భగవంతుడి గుణగణ వైభవాన్ని వినడం. రెండోదికీర్తనం.భగవంతుణ్ణి కీర్తించడం. మూడోది ఆయనను ఎల్లప్పుడూ స్మరించడం.నాలుగోది ప్రార్థించడం. అయిదోది విగ్రహ రూపంలో భగవంతుణ్ణి ఆరాధించడం. ఆరోది భగవంతుడి పాద పద్మాలను సేవించడం. ఏడోది భగవంతుడికి సేవకుడిగా వ్యవహరిస్తూ..అన్ని రకాల సేవలనూ చేయడం. ఎనిమిదోది భగవంతుణ్ణి స్నేహితుడిగా భావించడం. చివరిది భగవంతుడికి సమస్తం అర్పించి. శరణాగతి చేయడం. సనాతన ధర్మంలో ఈ తొమ్మిదీ కనిపిస్తాయి. శ్రీల ప్రభుపాద. హరేకృష్ణ ఉద్యమాన్ని స్థాపించి, ప్రపంచవ్యాప్తం చేశారు. భగవంతుడి పవిత్ర నామాలను జపం ద్వారా సనాతన ధర్మాన్ని వ్యాప్తి చేశారు. భగవంతుడి నామాలు అసంఖ్యాకం. 'కృష్ణ' అనేదిసర్వోన్నతుడైన భగవంతుణ్ణి సూచించే ప్రాథమికమైన,అత్యంత ఆకర్షణీయమైన నామం. 'దేవుడు' లేదా 'భగవంతుడు' అనేవి అదే దేవాదిదేవుణ్ణి సూచించే అన్యనామాలు.మత, వర్ణ, లింగ బేధాలు కానీ, శారీరక లేదా భౌతిక ప్రాతిపదికన వివక్షలు కానీ లేకుండా..అందరికీ భగవత్ప్రేమను హరే కృష్ణ ఉద్యమం బోధిస్తుంది.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక

శుక్రవారం.21.03.2025

# క్వింటా మిర్చికి రూ.21వేలు మద్దతు ధర ప్రకటించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలే కౌలురైతుల నుంచి నేరుగా కొనుగోలు చేయాలి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిపిఐ డిమాండ్.

క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 20. క్వింటా మిర్చికి రూ.21వేలు మద్దతు ధర ప్రకటించి నేరుగా కౌలు రైతుల నుంచే కొనుగోలు చేసి ఆదుకోవాలనిహా పెదకూరపాడు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కంచేటి పెద్దబ్బాయిహా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హారైతు సంఘం సిపిఐ బృందం ఆధ్వర్యంలోహా పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని పిసపాడుహా ఎర్రబాలెం 88 తాళ్లూరు,హా ఎర్రబాలెం గురువారంహా గ్రామాల్లో పర్యటించి మిర్చి పొలాలను,కల్లోని మిర్చిని పరిశీలించి మిర్చి ధరల గురించి రైతులను,కౌలురైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఒక ఎకరంలో మిర్చి పంట పండించడానికి రూ.2,52,500లు

పైన అవుతుందని ఎకరానికి రూ.50వేలు ముందస్తుగా కౌలు చెల్లించాలని రైతులు వాపోయారు . మిరపనారుకు రూ.22,500లు ఖర్చు అవుతుందన్నారు. ఎరువులు, పురుగు మందులకు సుమారు రూ.80 వేలు పై మాటే ఖర్చువుతుందన్నారు. దుక్కికి రూ.40వేలు, కూలీలకు రూ. 40వేలు,మొత్తం పెట్టుబడికి వడ్డీ రూ.20వేలు పైబడి చెల్లించాలన్నారు.నకిలీ మిరపనారు, కల్తీ పురుగుమందులు, నాణ్యతలేని ఎరువులు మరియు పర్యావరణంలో వచ్చిన మార్పుల వల్ల వైరస్ తెగుళ్ళు వల్ల పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గిపోతుందని అని చెప్పారు. ఎకరానికి 20 క్వింటాలు రావాల్సి ఉండగా కేవలం 12 క్వింటాల లోపే దిగుబడి వస్తుందన్నారు.వచ్చిన పంటకుహా కూడా నాణ్యత లేదని కళ్ళాల్లో ఉన్న క్వింటా మిర్చిని రూ.9వేలు నుంచి రూ.10వేలకు మించి అడగడం లేదన్నారు.దీని వల్ల కనీసం ఖర్చులు కూడా రావట్లేదని



ఆవేదన వెలబుచ్చారు. గుంటూరు మార్కెట్ తీసుకెళ్తే క్వింటాలకు రూ.1000లు రవాణా చార్జీలుహా అవుతున్నాయన్నారు.మార్కెట్లో వివిధ రకాల పేరులతోహా క్వింటాలకు రూ.450లుహా చొప్పునహా వసూళ్ళు చేస్తున్నారని జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు భైర పట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజకవర్గ సిపి కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాండు ఆకుల శ్రీనివాసరావు రైతు నాయకులు రామయ్య, నాగేశ్వరరావు, మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# గడిచిన 8 నెల్లలో గంజాయి నిర్మూలనకు సమూలన మార్పులు

శ్రీకాకుళం : పలనాడు జ్యోతి: విశాఖపట్నం రేంజ్ పరిధిలో గడిచిన 8 నెల్లలో గంజాయి నిర్మూలనకు సమూల మార్పులు తీసుకువచ్చామని, గంజాయితో అక్రమ ఆస్తుల సంపాదని జప్తు చేస్తామని విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి ఐపిఎస్ హెచ్చరించి, యువత మత్తు పదార్థాలు కు బానిసై అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. 226 గంజాయి కేసులలో 7378 కేజీల గంజాయిని డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో రేంజ్ డీఐజీ నిర్వీర్యం చేశారు. ఆంధ్రప్రదేశ్ గౌరవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ హరీష్ కుమార్ గుప్త ఐపీఎస్ ఆదేశాల మేరకు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాల పోలీసులు వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని ఈరోజు శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, పాత కుంకాము గ్రామం పరిధిలో ఉన్న రైన్ బో ఇండస్ట్రీ వద్ద డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ వకల్ జిందాల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి వారు గంజాయి ధ్వంస నిర్వీర్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ.. విశాఖపట్నం రేంజ్ పరిధిలో గడిచిన కొద్దీ రోజుల్లో వివిధ కేసులలో పట్టుబడిన, స్వాదీనం చేసుకున్న గంజాయిని నిర్వీర్యం చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాలో మొత్తానికి 226 కేసులలో 7378 కేజీల గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేస్తున్నామని తెలిపారు. 2025 సంవత్సరంలోని రేంజ్ పరిధిలో మొదటి దశలో అనకపల్లి జిల్లాలో జనవరి నెలలో 34.419 కేజీల గంజాయి, 39.4 లీటర్ల హాషిష్ ఆయిల్, రెండవ దశలో ఏఎస్ఆర్ జిల్లాల్లో ఫిబ్రవరి నెలలో 3075 కేజీల గంజాయిని, 25.5 లీటర్ల హాషిష్ ఆయిల్ నిర్వీర్యం చేయడం జరిగిందని తెలిపారు. మూడువ దశలో నేడు శ్రీకాకుళంలో డిస్పోజెల్ చేస్తున్నామని తెలిపారు. గడిచిన 8



నెలల కాలంలో గంజాయిని పూర్తీ స్థాయిలో నిర్మూలన చర్యలలో భాగంగా 524 కేసులలో 31768 కేజీల గంజాయిని, 12.05 లీటర్ల హాషిష్ ఆయిల్, 372 వాహనాలు సీజ్ చేసి 2050 మంది నింతుల్ని అరెస్టు చేయగా అందులో 575 మంది ఇంటర్ స్టేట్ నిందితులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు ప్రణాళికలో రేంజ్ పరిధిలో గల ఒడిస్సా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయి అక్రమ రవాణా జరుగుతుంది అని గుర్తించి 24 అంతర్ రాష్ట్ర సరిహద్దుగా, 15 జిల్లాల సరిహద్దుగా ప్రధాన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాలకు అనుసంధానం చేయడం జరిగింది అని తెలిపారు. గంజాయి సాగుని అరికట్టి, ప్రత్యామ్నాయ పంటల గాను 4.68 ప్లాంట్ లో 22 రకాల విత్తనాలను 11 ఎకరాలకు రబి సీజన్లో అందజేయడం జరిగింది. ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా 20 మండలాల్లో 10,256 రైతులు పంటలను పండించేందుకు మొగ్గు చూపుతున్నారు

# మైనార్టీ వర్గాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విస్మరించారు : మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష

కడప :పలనాడు జ్యోతి: ఇంత కష్టపడి సాధించిన ఎంబర్కెషన్ పాయింట్ తీసేయడం బాధాకరమై మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం మాత్రమే అన్నారు. మైనార్టీ వర్గాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తన నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంజాద్ భాష మాట్లాడారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళే వారికి విజయవాడ నుండి ఎంబార్కేశన్ పాయింట్ తొలగించారు అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో ఎంతో ప్రయాసలతో, కష్టపడి ఇక్కడ పాయింట్ సాధించాము అని చెప్పారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల విజయవాడ ఎంబర్కె పాయింట్ తొలగించారన్నారు. గతంలో మన రాష్ట్రం నుండి హజ్ యాత్రకు వెళ్లాలంటే వేరే ప్రాంతాల నుండి వెళ్ళేవారు తెలిపారు. 2019 లో కూడా హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హాజీలు యాత్రకు వెళ్లారు. అప్పట్లో తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్ర హాజీలకు సరైన సదుపాయాలు



కల్పించలేదు అన్నారు. ఆ తర్వాత మన రాష్ట్రం నుండే హాజీలను హజ్ యాత్రకు పంపించాలని అప్పటి సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది అని తెలిపారు. 2020లో మన రాష్ట్రం విజయవాడ నుండి ఎంబార్కేశన్ పాయింట్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. 2020, 2021 రెండేళ్లు కరోనా నేపథ్యంలో హజ్ యాత్ర జరగలేదు. 2022 లో కూడా తక్కువ మందిని మాత్రమే అక్కడి ప్రభుత్వం అనుమతించింది. 2023 లో కేంద్ర ప్రభుత్వానికి అప్పటి వైసీపీ ప్రభుత్వం లేఖ రాయడం జరిగింది. 2023 లో మన రాష్ట్రం నుండి విజయవాడ ఎంబర్కేశాన్ పాయింట్ నుండీ 1813 మంది హజ్ యాత్రకు వెళ్లారు అని తెలిపారు. అదనపు భారాన్ని అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఉత్తర్వులు జారీచేసింది. విలేకరుల సమావేశంలో మాజీ హజ్ కమిటీ చైర్మన్ గౌసులాజం, మాజీ చైర్మన్ కరిముల్లా, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జాఫుల్లా, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, అస్మతుల్లా, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ ఇలియాస్, జిల్లా కార్యదర్శి చాంద్ బాషా, జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ రిజ్వాన్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం, నాయకులు రాయల్ బాబు, చాంద్ అలీ,సలీం సాహెబ్, భాన్న ఉన్నారు.

# రాపూరి పల్లెలో ఉద్రిక్త వాతావరణం

బి.కొత్తకోట:పలనాడు జ్యోతి: అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం రాపూరి పల్లి సచివాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడ పెద్ద ఎత్తున టిడిపి, వైసిపి శ్రేణులు చేరుకోవడంతో, భారీగా పోలీసులు మోహరించారు. రంగసముద్రం చెరువు చేపల వేలంలో ధరావత్తు చేయడానికి నిన్నటి దినం ఆఖరి రోజు అయినందున పెద్ద ఎత్తున ప్రజలు ధరావత్తు రుసుము చెల్లించడానికి రాపూరిపల్లి సచివాలయ కార్యాలయానికి వెళ్లడంతో కొందరు కార్యాలయంలోనే తిష్ట వేసి వేలంలో పాల్గొనకుండా తమను అడ్డుకున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. రాపూరి వాండ్లపల్లి పంచాయతీ సెక్రెటరీ సురేఖ కనుసన్నలోనే ఈ తంతు మొత్తం జరుగుతోందని గ్రామస్తులు తెలిపారు. కార్యాలయంలోకి మీడియాను కూడా అనుమతి లేదంటూ పెద్దతిప్పసముద్రం ఎస్ఐ అధికారులు హుకుం జారీ చేశారు. పంచాయతీ



ఆదాయంపై దృష్టి పెట్టాలి. కానీ ఇలా ఏకపక్షంగా వ్యవహరించడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు చొరవ చేసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అందరూ వేలంలో పాల్గొనే విధంగా మరల ధరావత్తు చెల్లించుకునేందుకు అవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎమీ జాక్సన్ కొత్త డేటింగ్ పై ఆగని రూమర్లు



అందాల ఎమీ జాక్సన్ బ్రిటన్ కి చెందిన బిలియనీర్ జార్జి పనాయటౌని పెళ్లాడి ఒక బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. కానీ ఇటీవల ఈ జంటకు బ్రేకప్ అయ్యిందన్న గుసగుసా వినిపిస్తోంది. అంతేకాదు గాసిప్ గర్ల్ స్టార్ ఎడ్ వెస్ట్ విక్ తో ఎమీజాక్సన్ గత కొంతకాలంగా డేటింగ్ చేస్తోందని కథనాలొస్తున్నాయి. ఇటీవలే వెస్ట్ విక్ పుట్టినరోజు వేళ ఇద్దరూ అతని కుటుంబంతో కలిసి సెలబ్రేట్ చేసుకోవడం ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఎడ్ విక్ 35వ పుట్టినరోజు వేడుకల్లో ఎమీజాక్సన్ అతడికి ఎంతో సన్నిహితంగా కనిపించింది. ఈ వీడియోలో ఎడ్ తన పుట్టినరోజు కేక్ ను కట్ చేస్తున్నప్పుడు అమీ అతనితో పాటు నిలబడి కనిపించింది. తన ప్రియమైన వారితో కలిసి వేడుకలో ఎడ్ విక్ నవ్వులు చిందిస్తూ కనిపించాడు. ఎడ్ విక్ తన బర్త్ డే కేక్ కట్ చేసి కొవ్వొత్తులను ఊదుతూ ఈ వీడియోలో కనిపించాడు. ఎడ్– ఎమీజాక్సన్ జంట ఇటీవల రాయల్ అస్కాట్– 2022కి హాజరయ్యారు. ఈ సంవత్సరం ప్రారంభంలో స్పెయిన్ లో విహారయాత్రలో కూడా కనిపించారు. గత డిసెంబర్ లో సౌదీ అరేబియాలోని రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో మొదటిసారిగా ఒకరినొకరు కలుసుకున్నారు. తక్షణమే ప్రేమలో పడ్డారు. ప్రస్తుతం ఆ ఇద్దరి అనుబంధంపైనా మీడియాలో రకరకాల కథనాలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఆ ఇద్దరి నుంచి ఎలాంటి ప్రకటనలు రాలేదు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఎమీ జాక్సన్ చివరిగా 2.0 చిత్రంలో కనిపించింది. ఇందులో రజనీకాంత్ – అక్షయ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. ఎమీ ప్రస్తుతం యునైటెడ్ కింగ్ డమ్ లో నివాసం ఉంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో .. తన కొడుకు ఆండ్రియాస్ కొంచెం పెద్దయ్యాక తిరిగి సినిమాల్లోకి రావాలనుకుంటున్నానని .. భారతదేశంలో షూటింగ్ లను మిస్సవుతున్నానని కూడా పేర్కొంది.

# నిలువెత్తు అందగత్తె అదరహో

తెలుగు ప్రేక్షకులకు ఎస్ ఎం ఎస్ సినిమా తో పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా. ఈ అమ్మడు తక్కువ సమయంలోనే బ్యాక్ టు బ్యాక్ చిన్నా మీడియం రేంజ్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు ను దక్కించుకుంది. హీరోయిన్ గా తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా నటిస్తూ దాదాపు పుష్కర కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న రెజీనా ఇప్పటికి కూడా పలు సినిమాల్లో నటిస్తూ ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న పలు సినిమాలు చర్చల దశలో.. కొన్ని షూటింగ్ దశలో ఉ న్నాయి. హీరోయిన్ గానే కాకుండా స్పెషల్ సాంగ్ లో కనిపించడం.. ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తూ బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో కూడా తగ్గేదే లే అన్నట్లుగా అందాల ఆరబోత చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టిస్తోంది. తాజాగా రెజీనా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పెద్ద ఎత్తున అందాల ఆరబోత చేయకున్నా కూడా నిలువెత్తు అందం అనిపించేలా బాటమ్ యాంగిల్ ద్వారా ఈ అమ్మడి అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ కొంటగా చూస్తున్న రెజీనా అందం ను చూసి ప్రతి ఒక్కరు కూడా అదరహో అనకుండా ఉండలేరు అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. ఇటీవలే మెగాస్టార్ సినిమా లో ఐటెం సాంగ్ చేసిన ఈ అమ్మడు మరిన్ని ఐటెం సాంగ్స్ ను చేసేందుకు సిద్దం అన్నట్లుగా ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ తో అలరించే ముద్దుగుమ్మ రెజీనా స్టార్ హీరోలకు జోడీగా హీరోయిన్ గా నటించే అవకాశాలు మాత్రం ఇప్పటి



వరకు దక్కించుకోలేక పోయింది. ఆ ఆఫర్లు రాకపోవడంతో స్టార్ హీరోయిన్ గా మాత్రం ఈ అమ్మడు గుర్తింపు దక్కించుకోలేక పోయింది.

# వింత వ్యాధి గురించి బయటపెట్టిన హీరోయిన్


సినిమా రంగంలో నటీనటులు పైకి ఎంత స్టార్స్ హోదా తో కనిపించినా కూడా తెర వెనుక వారు కూడా అందరిలనే కొన్ని సమస్యలను తరచుగా ఎదుర్కొంటూ ఉంటారు. కొంతమందికి ఎంత డబ్బులు ఉన్నా కూడా నయం చేయలేని జబ్బులు వారిని ఇబ్బంది పెడుతూనే ఉంటాయి. అలాగే ఇటీవల ఒక హీరోయిన్ తన దీర్ఘకాలిక వ్యాధి గురించి చెప్పుకుని ఎవరు తప్పుగా అర్థం చేసుకోవద్దని ఒక వివరణ అయితే ఇచ్చింది. ఇష్క్ విష్క్' 'ఢిల్లీ బెల్లీ' సినిమాలతో బాలీవుడ్ లో గుర్తింపు పొందిన నటి షెనాజ్ ట్రెజరీ తన వ్యాధి గురించి సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ 40 ఏళ్ల నటి ప్రోసోపాగ్నోసియా అనే వ్యాధితో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. అది ఎలాంటి వ్యాధి అంటే ఎవరైనా వ్యక్తిని కొత్తగా కలిసినప్పుడు ఆ తర్వాత మళ్లీ అతన్ని గుర్తుపట్టలేనంతగా ఉంటుంది అని కొన్నిసార్లు తరచుగా కలిసే వ్యక్తిని కూడా చాలా ఈజీగా మర్చిపోతూ ఉంటాను అని ఈ బ్యూటీ తెలియజేసింది. ఇక ఈ వ్యాధి కారణంగా మనుషులను చాలాసార్లు గుర్తుపట్టలేని సమయంలో ఎదుటివారు తనకు పొగరు అని అనుకున్నారు అని కొన్నిసార్లు అయితే మొహం మీదే ఆ విషయాన్ని కూడా చెప్పినట్లుగా తెలియజేసింది. కానీ నా పరిస్థితి గురించి వారికి వివరణ ఇచ్చేవరకు అర్థమయ్యేది కాదని ఈ విషయంలో కొన్నిసార్లు నేను మానసికంగా ఆందోళన కూడా చెందానని షెనాజ్ ట్రెజరీ పేర్కొంది. మొదట నేను ఇలా ఎందుకు జరుగుతుంది అని వైద్యులను అడిగినప్పుడు



కొన్ని పరీక్షలు చేసిన అనంతరం వ్యాధి గురించి బయటపడినట్లుగా ఈ బ్యూటీ తెలియజేసింది. మెదడుకు సంబంధించిన ఈ వ్యాధి కొంతమంది ముఖాలను గుర్తుపట్టలేని విధంగా చేస్తుందని అయితే వారి హెయిర్ స్టైల్ చూసి గుర్తు పట్టే విధంగా మాత్రం అవకాశం ఉంటుంది అని వివరణ ఇచ్చింది. అయితే నెక్స్ట్ టైం వచ్చినప్పుడు ఆ వ్యక్తి తన హెయిర్ స్టైల్ మార్చుకుంటే మాత్రం మళ్ళీ మర్చిపోతాను అని కూడా షెనాజ్ ట్రెజరీ తెలియజేసింది.




# స్విమ్మింగ్ లో షామా సోయగాలు



దాదాపుగా పాతిక సంవత్సరాల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్ గా చేసిన ప్రయత్నాలు విఫలం అవ్వడం తో బుల్లితెరపై కూడా తన అదృష్టం ను పరీక్షించుకుంది. 2003 సంవత్సరంలో యే మేరీ లైఫ్ హై తో సోనీ టీవీ ద్వారా బుల్లి తెర ప్రేక్షకులకు చేరువ అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే మంచి పాపులారిటీని దక్కించుకున్నాడు. సోనీ టీవీలో ప్రసారం అయిన ఎన్నో షోలు మరియు సీరియల్స్ లో మెప్పించిన ముద్దుగుమ్మ షామా సికిందర్ ఆకట్టుకునే అందం తో పాటు నటన విషయంలో కూడా విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. నటిగానే కాకుండా మోడల్ గా కూడా సుధీర్ఘమైన కెరీర్ ను కొనసాగించిన ఈ అమ్మడు ముందు ముందు మరింతగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అన్నట్లుగా ఉంది. నాలుగు పదుల వయసులో పడ్డా కూడా షామా సికిందర్ అందాల ఆరబోత ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈమద్య కాలంలో ఈ అమ్మడి సోషల్ మీడియా ఫోటోలు కుర్రకారులో సైతం హీట్ ను పెంచుతున్నారు. పాతికేళ్ల ముద్దుగుమ్మకు ఏమాత్రం తగ్గకుండా కళ్లు పెద్దవి చేసి మరీ చూసే విధంగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా స్విమ్మింగ్ పూల్ లో పింక్ బికినీ లో క్లీవేజ్ షో చేస్తూ మతులు పోగొట్టే విధంగా అందాల ప్రదర్శణ చేసిన ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా రోజులుగా ఈ అమ్మడి హాట్ ఫోటోలు రెగ్యులర్ గా సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)